www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 52 | శనివారం | 14, డిసెంబర్ 2024 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

# మేడం.. నిధులివ్వండి..!

- పెండింగ్‌లో ఉన్న రూ.1800 కోట్లు తక్షణమే ఇవ్వండి
- ఏపీ నుండి వచ్చే రూ.408 కోట్లను ఇప్పించండి
- రూ. 2,547.07 కోట్ల రికవరీ ఆదేశాలు ఏకపక్షంగా ఉన్నాయి
- మరోసారి సమీక్షించి కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలి
- నిర్మలా సీతారామన్‌ను కోరిన సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణకు రావాల్సిన నిధులు అందేలా చూడాలని వినతి
- కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి వరుస భేటీలు
- కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో భేటీ
- పెండింగ్ రైల్వే ప్రాజెక్ట్‌లపై సీఎం చర్చ
- కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీకై విజ్ఞప్తి



**న్యూఢిల్లీ,డిసెంబర్13(వార్త వేదిక సూర్య):** తెలంగాణకు రావాల్సిన నిధులు అందేలా చూడాలని కేంద్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులను కలిశారు. ఈ సంధర్భంగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో కేంద్రం చొరవ చూపాలని సీఎం ప్రత్యేకంగా కేంద్రాన్ని కోరారు. రాజస్థాన్ పర్యటన పూర్తి చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు. ప్రధానంగా తెలంగాణ నిధులు, రైల్వే ప్రాజెక్ట పూర్తి, పలు అంశాలపై సీఎం రేవంత్ సుధీర్ఘ చర్చలు జరిపారు.

మిగతా 2లో..

## కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పండి

- రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

**న్యూఢిల్లీ,డిసెంబర్13(వార్త వేదిక సూర్య):** కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం భేటీ అయ్యారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ

మిగతా 2లో..



## అల్లు అరెస్ట్ విషయం
## తన ప్రమేయం లేదు

- చట్టం తనపని తాను చేసుకుపోతుంది
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ స్పష్టీకరణ



**న్యూఢిల్లీ, (వార్త వేదిక సూర్య):** టాలీవుడ్ నటుడు అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేసిన ఘటన సంచలనంగా మారింది. అరెస్ట్ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించిన ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లు అర్జున్ విషయంలో

మిగతా 2లో..



## ఈనెల 29న కొమరవెల్లి మల్లన్న కల్యాణం

- 19 జనవరి 2025 నుంచి జాతర ప్రారంభం
- 10 ఆదివారాలపాటు కొనసాగనున్న జాతర
- రాష్ట్ర దేవాదాయశాఖ నిర్ణయం

**చేర్యాల,(వార్త వేదిక సూర్య):** సిద్దిపేట జిల్లా చేర్యాలలోని కొమురవెల్లి మల్లికార్జున స్వామివారి కల్యాణం, జాతర లను వైభోవంగా నిర్ణయించాలని దేవా దాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. వేలాదిగా జాతరకు తరలివచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకుని ఏ చిన్న పొరపాటు తలెత్త కుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గురువారం డా.బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ

మిగతా 2లో..

# గవర్నర్ గ్రీన్ సిగ్నల్..!

- అనుమతి ఇచ్చిన తెలంగాణ గవర్నర్
- ప్రభుత్వానికి చేరిన ఫైలు
- ముందు ఏసీబీ విచారణకు నోటీసు
- తర్వాత విచారణలోనే అరెస్ట్ ?
- ఫార్ములా ఈ రేస్ కుంభకోణంలో పట్టుబిగిస్తున్న కాంగ్రెస్ సర్కార్
- ఆర్థిక శాఖ అనుమతి లేకుండానే అడ్డగోలుగా 50 కోట్ల చెల్లింపులు
- నిబంధనలకు విరుద్ధంగా విదేశీ సంస్థలకు నిధుల చెల్లింపు




## కేటీఆర్ అరెస్టుకు రంగం సిద్ధం

**హైదరాబాద్, డిసెంబర్ 13 (వార్త వేదిక సూర్య):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రేవంత్ సర్కారు ఉచ్చు బిగిస్తోంది. ఫార్ములా ఈ-రేస్ కుంభ కోణంలో జరిగిన ఆర్థిక అవకతవకలు, నిబంధనలకు విరుద్ధంగా నిధుల మంజూరు అంశాలపై కేటీఆర్ పాత్రను నిర్ధారించిన ఏసీబీ, ఆయన విచారణకు ప్రభుత్వ అనుమతి కోరింది. ఇదే కేసులో కీలకపాత్ర పోషించిన ఇద్దరు ఐఏఎస్‌ల విచారణకు ప్రభుత్వం అనుమతించింది. అయితే కేటీఆర్ ఎమ్మెల్యే అయినందున, ఆయన విచారణకు అనుమతి కోరుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ అనుమతి కోరింది. సుదీర్ఘకాలం తర్వాత గవర్నర్ ఆ ఫైలుపై ఆమోద ముద్ర వేశారు. దానితో ఇక కేటీఆర్ విచారణ, ఆ తర్వాత అరెస్టే తరువాయి అని స్పష్టమయిపోయింది. బీఆర్ఎస్ హయాంలో ఫార్ములా ఈ-రేసింగ్ వ్యవ హారంలో, కేసీఆర్ సర్కారు అడ్డగోలు నిర్ణయాలు తీసుకుం దని కాంగ్రెస్ ప్రభుత్వం అనుమానిస్తోంది. ఆర్థిక శాఖ అనుమతి లేకుండానే మున్సిపల్ శాఖ నుంచి, 50 కోట్ల రూపాయల చెల్లింపులు

మిగతా 2లో..

# పబ్‌లు, బార్లలో మైనర్లకు అనుమతి లేదు

- ఈవెంట్స్‌లో సీసీ కెమెరాలు తప్పనిసరి
- వేడుకల్లో అశ్లీల నృత్యాలపై నిషేధం
- రాత్రి 10 తర్వాత లౌడ్ స్పీకర్లు బ్యాన్
- న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల ఆంక్షలు



**హైదరాబాద్, డిసెంబర్ 13 (వార్త వేదిక సూర్య):** హైదరాబాద్‌లో న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల ఆంక్షలు విధించారు. న్యూ ఇయర్ ఈవెంట్ నిర్వాహకులకు పోలీసులు కీలక హెచ్చరికలు జారీ చేశారు. ఈవెంట్స్‌లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. వేడుకల్లో అశ్లీల నృత్యాలపై నిషేధం విధించారు. ఔట్‌డోర్‌లో రాత్రి 10 తర్వాత లౌడ్ స్పీకర్లు బ్యాన్ చేశారు. పబ్‌లు, బార్లలో మైనర్లకు అనుమతి లేదని హైదరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు. పార్టీల్లో డ్రగ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని.. హైదరా బాద్ పోలీసులు వార్నింగ్ ఇచ్చారు. తాగి వాహనం నడిపితే 10 వేలు జరిమానా, 6 నెలలు జైలు శిక్ష తప్పదని స్పష్టం చేశారు. మైనర్లు వాహనం నడిపితే యజమానిపైనా కేసు నమోదు చేస్తామన్న పోలీసులు.. ర్యాష్ డ్రైవింగ్‌పై వెహికల్ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే.. చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## చంపేస్తోన్న చలి పులి

- తగ్గిన ఉష్ణోగ్రతలు..
- వణుకుతున్న జనం

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):** తెలుగు రాష్ట్రాలనూ మంచు ముంచేస్తోంది. చలితీవ్రత రోజురోజుకు పెరుగుతుంది. అటు దట్టమైన మంచుతో వాహనాలు, విమానాల రాకపోకలు తీవ్ర అంతరాయం ఏర్పడు తోంది. విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో భారీగా పొగ మంచు కురుస్తోంది.

మిగతా 2లో..



## మొగుడంపల్లిలో భారీగా డ్రగ్స్ పట్టివేత

**సంగారెడ్డి,డిసెంబర్ 13 (వార్త వేదిక సూర్య):** సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లిలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. డ్రగ్స్ తరలిస్తున్నారన్న సమాచారంతో మొగడంపల్లి మండలం మాడిగి అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిం చారు. ఈ క్రమంలో ఓ లారీ డ్రగ్స్‌ను గుర్తించి వాటిని సీజ్ చేశారు. వాటి విలువ రూ.50 కోట్లు ఉంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఒడరేవు నుంచి వాటిని ముంబైకి తరలిస్తున్నారని తెలుస్తున్నది.




మిగతా 2లో..

## జూన్ 15న నీట్ పీజీ పరీక్ష

- నీట్ పీజీ 2025 పరీక్ష తేదీ ప్రకటన

**న్యూఢిల్లీ,డిసెంబర్13(వార్త వేదిక సూర్య):** దేశ వ్యాప్తంగా ఉన్న ప్రతిష్టాత్మక మెడికల్ విద్యా సంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరానికి పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు నిర్వహించే నీట్ పీజీ పరీక్ష 2025 తేదీని నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రకటించింది. వచ్చే ఏడాది జూన్

మిగతా 2లో..






## రాజ్యాంగం అంటే
## సంఘ్ బుక్ కాదు

- ఎందరో మహానుభావుల అనుభవసారం
- నెహ్రూ పేరునే ఎన్నటికీ చెరిపేయలేరు
- లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చలో ప్రియాంక

**న్యూఢిల్లీ,డిసెంబర్13(వార్త వేదిక సూర్య):** భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా లోక్‌సభలో

మిగతా 2లో..



## రైతులకు ఆర్బీఐ శుభవార్త

- రైతులకిచ్చే రుణ పరిమితి పెంపు
- రూ1.60 లక్షల నుంచి రూ.2లక్షల పరిమితిని పెంపు
- ఉత్తర్వులు జారీచేసిన ఆర్బీఐ

**న్యూఢిల్లీ,డిసెంబర్13(వార్త వేదిక సూర్య):** రైతులకు ఆర్బీఐ శుభవార్త తెలిపింది. వ్యవసాయ అవసరాలకు, పంటల సాగుకు ఎలాంటి పూచీకత్తు లేకుండా బ్యాంకులు ఇవ్వాల్సిన గరిష్ఠ రుణ పరిమితిని ప్రస్తుతం ఉన్న రూ1.60 లక్షల నుంచి రూ.2లక్షలు పెంచుతూ ఉత్తర్వులు జారీచేసింది. వచ్చే నెల ఒకటిలోగా ఈ ఆదేశాలను ఎట్టిపరిస్థితుల్లోనూ ఆమల్లోకి తీసుకురావాలని ఆదేశించింది. రుణ పరిమితి పెంచినట్లు రైతులందరికీ తెలిసేలా అన్ని మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపింది.వ్యవసాయ అనుబంధ పనులు చేపట్టేవారికి కూడా ఈ పెంపుదల వర్తిస్తుందని పేర్కొంది. పంటల సాగుకు రైతులు పెడుతున్న వ్యయం, ద్రవ్యోల్బణం పెరుగుదలను పరిశీలిస్తూ ఆర్బీఐ ఈ పరిమితిని పెంచుతూ వస్తోంది. 2004లో ఈ రుణం పరిమితి

మిగతా 2లో..



## భారత రాజ్యాంగం
## ప్రతీ పౌరుడికి దిక్సూచి

- రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 13 (వార్త వేదిక సూర్య):** భారతరాజ్యాంగం ప్రతి పౌరుడికి ఒక దిక్సూచి అని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా పార్లమెంట్‌లోని ఉభయ సభల్లో రెండు రోజుల పాటు ప్రత్యేక చర్చ జరగనున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా లోక్‌సభలో శుక్రవారం ఉదయం జీరో అవర్ ముగిసిన తర్వాత చర్చ ప్రారంభమైంది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

మిగతా 2లో..



## అత్యంత శక్తిమంతమైన
## మహిళగా నిర్మలమ్మ

- భారత్ నుంచి ముగ్గురు మహిళలకు చోటు
- ఫోర్బ్స్ 2024 జాబితా విడుదల

**న్యూఢిల్లీ,డిసెంబర్13(వార్త వేదిక సూర్య):** ఫోర్బ్స్ 2024 సంవత్సరానికిగాను విడుదల చేసిన ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన మహిళల జాబితాలో భారత్ నుంచి ముగ్గురు మహిళలకు చోటు దక్కింది.

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# మేడం.. నిధులివ్వండి..!

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో భేటీ కాగా, పెండింగ్ లో ఉన్న రైల్వే ప్రాజెక్ట్ లపై సీఎం చర్చించారు. అందులో కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, వికారాబాద్ - కృష్ణ స్టేషన్ల మధ్య పూర్తిగా రైల్వే శాఖ వ్యయంతో నూతన రైలుమార్గం నిర్మించాలని కోరారు.అనంతరం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ తో భేటీ కాగా కీలక అంశాలపై చర్చ సాగింది. వెనక బడిన జిల్లాలకు పునర్విభజన చట్ట ప్రకారం ఇవ్వాల్సిన నిధులను వెంటనే తెలంగాణకు విడుదల చేసేలా చూడాలని కేంద్ర మంత్రికి సీఎం సూచించారు. నాలుగేళ్ల నుండి పెండింగ్ లో ఉన్న రూ. 1800 కోట్లు తక్షణం విడుదల చేయాలన్నారు. ఉమ్మడి సంస్థల నిర్వహణ వ్యయం రూ.408 కోట్లను ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పించాలని కేంద్రాన్ని కోరారు.విదేశీ ఆర్థిక సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య రుణాల పంపిణీ విషయంలో తెలంగాణ నుండి ఏకపక్షంగా రూ. 2,547.07 కోట్ల రికవరీకి కేంద్రం ఏకపక్ష ఆదేశాల పై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు సీఎం. అలాగే ఈ విషయంలో మరోసారి సమీక్షించి సరైన నిర్ణయం తీసుకోవాలని వినతి పత్రాన్ని కూడా సీఎం అందజేశారు. అయితే కేంద్రాన్ని సీఎం కోరగా, సానుకూల స్పందన వచ్చినట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా తెలంగాణ పట్ల వివక్షత చూపకుండా, రాష్ట్రానికి రావాల్సిన నిధులు త్వరితగతిన అందేలా చూడాలని సీఎం కోరారు. సీఎం వెంట తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు కూడా భేటీలలో పాల్గొని తమ వాణి వినిపించారు.

## కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పండి

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటును పేర్కొన్న విషయాన్ని కేంద్ర మంత్రికి సీఎం గుర్తు చేశారు. కాజీపేటలో పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ (పీవోహెచ్) వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించిందని ముఖ్యమంత్రి తెలిపారు.ఈ మార్గం నిర్మిస్తే దక్షిణ తెలంగాణలో మారుమూలన వెనుక బడి ఉన్న పరిగి, కొడంగల్, చిట్లపల్లె, టేకల్ కోడ్, రావులపల్లి, మాటూరు, దౌల్తాబాద్, దామరగిద్ద, నారాయణపేట్, మక్తల్ అభివృద్ధి చెందడంతో పాటు తాండూర్ సమీపంలోని సిమెంట్ క్లస్టర్, ఇతర పరిశ్రమలు అభివృద్ధికి అవకాశం ఉంటుందని వివరించారు. ఈ మార్గంతో వికారాబాద్ జంక్షన్ నుంచి కృష్ణా స్టేషన్ల మధ్య 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని తెలిపారు. కల్వకుర్తి-మాచర్ల మధ్య నూతన రైలు మార్గం మంజూరు చేయాలని రైల్వే శాఖ మంత్రిని సీఎం కోరారు. కల్వకుర్తి నుంచి వంగూరు-కందుకూరు-దేవరకొండ-చలకుర్తి-తిరుమలగిరి మీదుగా మాచర్ల వరకు తాము ప్రతిపాదించే నూతన మార్గం ప్రతిపాదిత గద్వాల-డోర్నకల్, ఇప్పటికే ఉన్న మాచర్ల మార్గాలను అనుసంధానిస్తుందని సీఎం వివరించారు.

ఈ మార్గం నిర్మిస్తే సిమెంట్ పరిశ్రమలతో పాటు అటవీ ఉత్పత్తుల విక్రయానికి ప్రయోజనం కలుగుతుందని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. ఈ మార్గంతో సికింద్రాబాద్, గుంటూరు, డోన్ సెక్షన్ల మధ్య అనుసంధానత కలిగి శ్రీశైలం వెళ్లే భక్తుల సులభతర ప్రయాణానికి అవకాశం కల్పిస్తుందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. డోర్నకల్-మిర్యాలగూడ (పాపట పల్లి-జాన్ పహాడ్), డోర్నకల్-గద్వాల ప్రతిపాదిత రైలు మార్గాలను పునఃపరిశీలించాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ రెండు రైలు మార్గాలు ఖమ్మం జిల్లాలోని సారవంతమైన భూములు, చెరకు పరిశ్రమలు, గ్రానైట్ పరిశ్రమలు, సైబరియన్ వలస పక్షుల కేంద్రం, భారతదేశంలోని అతి పెద్ద బౌద్ధ స్తూపం, పాలేరు రిక్రియేషన్ ప్రాంతాల మీదుగా ఉన్నాయని సీఎం తెలిపారు.

ముఖ్యమంత్రి వెంట ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, డాక్టర్ మల్లు రవి, కుందూరు రఘువీర్ రెడ్డి, సురేశ్ షెట్కార్, గడ్డం వంశీకృష్ణ, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎం.అనిల్ కుమార్ యాదవ్ ఉన్నారు.

## అల్లు అరెస్ట్ విషయం తన ప్రమేయం లేదు

(మొదటి పేజీ తరువాయి)

చట్టం తన పని తాను చేసుకు పోతుందన్నారు. ఇందులో తన జోక్యం ఏమీ ఉండదని.. చట్టం ముందు అందరూ సమానులేనన్నారు. చట్టపరమైన ప్రక్రియ జరుగుతుందన్నారు. తొక్కిసలాటలో ఒకరు చనిపోయిన నేపథ్యంలో పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని.. మోహన్ బాబు విషయంలో కోర్టు ఉత్తర్వులు ఉన్నాయన్నారు. ఈ నెల 4న ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని సంధ్య థియేటర్‌లో పుష్ప-2 బెనిఫిట్ షో సందర్భంగా వచ్చారు. ఆ సమయంలోనే ఒక్కసారిగా తొక్కిసలాట జరిగింది. ఈ క్రమంలో రేవతి అనే మహిళ మృతి చెందింది.

ఆమె కుమారుడు గాయాలకు గురయ్యాడు. ఘటనలో మృతురాలి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు అల్లు అర్జున్‌తోపాటు పలువురిపై కేసులు నమోదు చేశారు. ఇప్పటికే ఈ వ్యవహారంలో ముగ్గురిని అరెస్టు చేశారు. అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారు. అల్లు అర్జున్‌పై బీఎన్ఎస్ 118 (1), బీఎన్ఎస్ 105, రెడ్‌విత్ 3/5 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. రేవతి మృతిపై అల్లు అర్జున్ దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేయడంతో పాటు ఆమె కుటుంబానికి రూ.25లక్షల సాయం ప్రకటించారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ క్రమంలో అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్టు చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్టు అనంతరం గాంధీ ఆసుపత్రిలో పరీక్షలు చేశారు. ఆ తర్వాత ఆయనను కోర్టులో హాజరుపరుచనున్నారు. మరో వైపు పుష్ప స్టార్ తరఫు న్యాయవాదులు హైకోర్టును ఆశ్రయించారు.

## భారత రాజ్యాంగం ప్రతీ పౌరుడికి దిక్సూచి

(మొదటి పేజీ తరువాయి)

దిగువ సభలో రాజ్యాంగంపై చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. దేశాన్ని ఐక్యంగా, ప్రజాస్వామ్యంగా, స్వావలంబనగా ఉంచేందుకు రాజ్యాంగం ఓ రోడ్‌మ్యాప్‌గా ఉపయోగపడుతుందని తెలిపారు. అయితే, ప్రతిపక్షాలు అనేక సందర్భాల్లో రాజ్యాంగాన్ని అవమానించాయని మండిపడ్డారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని ముఖ్యమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని అనేక కీలక పథకాలను అభివృద్ధి చేసినట్లు చెప్పారు.

కాగా, శనివారం వరకూ ఈ చర్చ కొనసాగుతుంది. సభ్యులు దీనిపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఇక చర్చకు ముగింపుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రేపు సమాధానం ఇవ్వనున్నారు.




## రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదు

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక చర్చ జరుగుతోంది. జమిలిపైనా ప్రభుత్వం ముందుడుగు వేయడంతో వాడీవేడీగా చర్చ సాగింది. ఎందరో మహానుభావుల అనుభవ సారం మన రాజ్యాంగం అని అన్నారు. ఇందులో విపక్షాల తరఫున కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా చర్చను ప్రారంభించారు.

ఎంపీగా ఇటీవలే పార్లమెంట్‌లో అడుగుపెట్టిన ఆమె.. లోక్‌సభలో ప్రసంగం చేయడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార భాజపా, ఆరెస్సెస్‌పై విమర్శలు చేశారు. రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదని ఆర్ఎస్ఎస్‌ను ఉద్దేశించి దుయ్యబట్టారు. భాజపా ఎల్లప్పుడూ గతం గురించే మాట్లాడుతుంది. కానీ, దేశ ప్రగతి కోసం ఇప్పుడేం చేస్తున్నారో వారు మాట్లాడాలన్నారు. దేశంలో జరిగే అన్నిటికీ నెహ్రూనే కారణమా? నెహ్రూ పేరును, ఆయన ప్రసంగాలను మీరు పుస్తకాల నుంచి తొలగించగలరేమో.. కానీ, స్వతంత్ర్య పోరాటంలో, జాతి నిర్మాణంలో ఆయన పాత్రను చెరిపేయలేరు' అని ప్రియాంక కౌంటర్ ఇచ్చారు.. ఈ సందర్భంగా 2017లో జరిగిన ఉన్నావ్ అత్యాచార ఘటనను ఆమె ప్రస్తావించారు. ఇలాంటి ఘటనల్లో బాధితులకు పోరాడే హక్కును రాజ్యాంగమే కల్పించిందన్నారు.

ఈ సందర్భంగా అదానీ వ్యవహారంపై కాంగ్రెస్ ఎంపీ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. 'ఒక్కరిని కాపాడటం కోసం 142 కోట్ల మంది భారతీయుల ప్రయోజనాలను విస్మరిస్తున్నారు. సంపద, రోడ్లు, పోర్టులు, గనులు అన్నీ ఆయనకే ఇస్తున్నారు' అని మండిపడ్డారు. ప్రజల తరఫున పోరాడే ప్రతిపక్షాల గళాన్ని అణచివేసేందుకు తప్పుడు కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేసి విపక్ష నేతలపై వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఇతర దేశాలతో పోలిస్తే మన స్వాతంత్ర్య పోరాటం ప్రత్యేకమైనది. సత్యం, అహింస అనే పునాదులపైనే మనం పోరాడాం. మన స్వాతంత్ర్య ఉద్యమం ప్రజాస్వామ్య గళం. దాన్నుంచి ఉద్భవించినదే రాజ్యాంగం. ఇది కేవలం డాక్యుమెంట్ కాదు.. అంబేడ్కర్, మౌలానా ఆజాద్, రాజగోపాలచారి, నెహ్రూ వంటి ఎంతోమంది నేతలు ఎన్నో ఏళ్ల పాటు తమ జీవితాలను అంకితం చేసి దీన్ని రూపొందించారు. ప్రజా హక్కులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తే శక్తిని రాజ్యాంగం మనకు కల్పించింది. ఇది దేశ ప్రజలను కాపాడే 'సురక్షా కవచం'లా ఉంది. అయితే దీన్ని బద్దలుకొట్టేందుకు అధికార ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేసింది. గత పదేళ్లలో ఈ రక్షణ కవచాన్ని బలహీనపర్చింది. లేట్రల్ ఎంట్రీ, ప్రైవేటీకరణ వంటి చర్యలతో రిజర్వేషన్లను బలహీనపర్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీ వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చాలని ఎన్డీయే భావించింది. అది జరగకపోవడంతో ఆ ప్రతిపాదనలపై వెనక్కి తగ్గింది. ఇది సంవిధాన్.. సంఘ్ రూల్ బుక్ కాదు' అని కాంగ్రెస్ ఎంపీ దుయ్యబట్టారు. కులగణన జరగాలని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారని తెలిపారు.

## రైతులకు ఆర్బీఐ శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

కేవలం రూ.10వేలే ఉంది. 20ఏళ్ల వ్యవధిలో రైతులకు పంట సాగు ఖర్చులు 20 రేట్లు పెరిగినట్లు అర్థమవుతుందని సీనియర్ బ్యాంకు ఉన్నతాధికారి ఒకరు ఈటీవీ భారత్‌కు తెలిపారు. సాధారణంగా భూ యజమానులు పంట సాగుచేసినా సాగుచేయకున్నా బ్యాంకుల నుంచి పంటరుణం తీసుకుంటున్నా రన్నారు. ఇందుకు ఎలాంటి పూచీకత్తును బ్యాంకులు తీసుకోవద్దని ఆర్బీఐ స్పష్టం చేసింది.

అయినప్పటికీ కొన్ని బ్యాంకులు పాస్ పుస్తకాలను పూచీకత్తు కింద పెట్టుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే 30శాతానికి పైగా భూములను యజమానులు కౌలుకు ఇస్తున్నారు. కౌలుదారులకు పట్టాదారు పాసు పుస్తకాలు ఉండవనే కారణంగా బ్యాంకులు వారికి పంటరుణాలు ఇవ్వడం లేదు.

కౌలు రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో పూచీకత్తు అడగకుండానే పంటల సాగుకు రుణం ఇవ్వాలని ఆర్బీఐ ఎప్పటికప్పుడు ఇలా ఆదేశాలిస్తున్న చాలా బ్యాంకులు ఈ విషయాన్ని అమలు చేయడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో తాకట్టు లేకుండా కౌలు రైతులకు పంటరుణాలు అందక, ప్రైవేటు వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు తీసుకుని ఆర్థికభారంతో నలిగిపోతున్నారని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి ఈటీవీ భారత్‌తో అన్నారు. వారికి కూడా పూచీకత్తు లేకుండా పంట రుణాలు ఇవ్వాలని బ్యాంకులను కోరినట్లు చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ మాదిరిగా ఎంతమందికి రుణాలు ఇచ్చారని కమిషన్‌కు వివరాలు అందజేయాలని బ్యాంకులను కోరినట్లు వివరించారు. భూమి ఉన్నా లేకున్నా వ్యవసాయ సంబంధ వ్యాపారం చేయాలి అనుకుంటే లేదా అగ్రి క్లినిక్ ఏర్పాటు చేయదలుచుకుంటే తాకట్టు లేకుండా రూ.5లక్షల వరకూ లోన్ ఇవ్వాలని 2004 మే 18న రిజర్వ్? బ్యాంకు ఆదేశాలిచ్చింది. అగ్రి క్లినిక్ అంటే పంటల సాగుకు అవసరమైన సలహాలు, సూచనలను రైతులకు ఇవ్వడమేకాకుండా వ్యవసాయానికి అవసరమైన అధునాతన సామగ్రిని విక్రయించడానికి నిరుద్యోగులు ఏర్పాటు చేసుకునే వ్యవసాయ సేవా సంస్థ. ఇలాంటి సేవా సంస్థలు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఎక్కువగా ఉన్నాయి. నిరుద్యోగులు అటు రైతులకు సేవలందిస్తూ ఇటు స్వయం ఉపాధి పొందుతున్నారు. తెలంగాణలో బ్యాంకులు పూచీకత్తు లేకుండా ఈ రుణాలను ఇవ్వకపోవడం వల్ల వీటిని ఏర్పాటు చేయడం నిరుద్యోగులకు సాధ్యపడటం లేదని అధికారులు తెలిపారు.

## ఆర్బీఐను పేల్చేస్తామంటూ బెదిరింపు మెయిల్

- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు బాంబు బెదిరింపు
- అప్రమత్తమైన పోలీసులు.. విచారణ మొదలు



న్యూఢిల్లీ,డిసెంబర్13(వార్త వేదిక సూర్య): రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ)కి బాంబు బెదిరింపు వచ్చింది. బ్యాంకును పేల్చివేస్తామంటూ బెదిరింపు మెయిల్ రావడంతో తీవ్ర కలకలం రేగింది. RBI అధికారిక వెబ్‌సైట్‌లో రష్యన్ భాషలో బెదిరింపులు వచ్చినట్లు ఒక ఇమెయిల్ వచ్చింది. ఆర్బీఐకి బెదిరింపుతో అప్రమత్తమైన పోలీసులు విచారణ చేపట్టారు. ఆర్బీఐని బాంబుతో పేల్చివేస్తామని మెయిల్‌లో పేర్కొన్నారు. ఘటనపై సమాచారం అందిన వెంటనే మాతా రమాబాయి మార్గ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ముంబై పోలీసులు తెలిపారు. నెల వ్యవధిలో ఇలాంటి సంఘటన జరగడం ఇది రెండోసారి.గతంలో కూడా ఆర్బీఐకి బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ ఏడాది నవంబర్‌లోనే ఆర్బీఐ కస్టమర్ కేర్ విభాగానికి బెదిరింపు కాల్ వచ్చింది. ఉదయం 10 గంటలకు కాల్ వచ్చింది. తాను లష్కరే తోయిబా సీఈఓ అని బ్యాంకును పేల్చేస్తామంటూ బెదిరించాడు.ఈరోజు తెల్లవారుజామున, ఢిల్లీలోని 6 ప్రముఖ పాఠశాలలకు కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. పాఠశాలలకు ఇమెయిల్ ద్వారా ఈ బెదిరింపు వచ్చింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అయితే అనుమానాస్పదంగా ఏమీ లభించలేదని ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఢిల్లీలోని ఈస్ట్ ఆఫ్ కైలాష్ DPS, సల్వాన్ స్కూల్, మోడ్రన్ స్కూల్ మరియు కేంబ్రిడ్జ్ స్కూల్‌లకు ఇ-మెయిల్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. పోలీసులు నాలుగు పాఠశాలలకు చేరుకుని విచారణ ప్రారంభించారు.

## అత్యంత శక్తిమంతమైన మహిళగా నిర్మలమ్మ

(మొదటి పేజీ తరువాయి)

వారిలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అగ్రస్థానం సంపాదించుకున్నారు. వాస్తవానికి ఫోర్బ్స్ జాబితాలో నిర్మలా సీతారామన్ ఉండడం వరుసగా ఇది ఆరోసారి కావడం గమనార్హం. ఫోర్బ్స్ - ప్రపంచవ్యాప్తంగా అత్యంత శక్తిమంతమైన 100 మంది మహిళల జాబితాలో నిర్మలా సీతారామన్ 28వ స్థానంలో నిలిచారు. గతేడాది ఆమె 32వ స్థానంలో ఉండగా, ఇప్పుడు మరో నాలుగు స్థానాలు ఎగబాకడం విశేషం. ఇక, భారత్ నుంచి హెచ్‌సీఎల్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ రోష్నీ నాడార్ మల్హోత్రా ఈ జాబితాలో 81వ స్థానం దక్కించుకున్నారు. గతేడాది ఈమె 60వ స్థానంలో ఉన్నారు. బయోకాన్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా తాజా జాబితాలో 82వ స్థానంలో నిలిచారు. గతేడాది కూడా ఆమె ఫోర్బ్స్ శక్తిమంతమైన మహిళగా చోటు దక్కించుకున్నారు. ఫోర్బ్స్ జాబితాలో యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ దెర్ లెయెన్ మరోసారి అగ్రస్థానం దక్కించుకున్నారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ అధిపతి క్రిస్టినా లగార్డ్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని రెండు, మూడు స్థానాలను సొంతం చేసుకున్నారు. బిల్‌గేట్స్ మాజీ భార్య మిలిందా ఫ్రెంచ్ గేట్స్ (8వ స్థానం), అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్ మాజీ సతీమణి మెకంజీ స్కాట్ (9వ స్థానం), ప్రముఖ పాప్ గాయని టేలర్ స్విఫ్ట్ (23 వ స్థానం) లాంటివారు ఈ జాబితాలో ఉన్నారు. ఇండియాలో తొలి, పూర్తిస్థాయి ఆర్థికమంత్రి అయిన నిర్మలా సీతారామన్, రాజకీయాల్లోకి రాకముందు బ్రిటన్ అగ్రికల్చర్ ఇంజినీర్స్ అసోసియేషన్, బీబీసీ వరల్డ్ సర్వీస్‌లలో కీలక పదవులు నిర్వర్తించారు. హెచ్‌సీఎల్ వ్యవస్థాపకుడు శివ్‌నాడార్ కుమార్తె రోష్నీ నాడార్ మల్హోత్రా. జులై 2020లో హెచ్‌సీఎల్ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వ్యూహాత్మక నిర్ణయాలతో కంపెనీని అగ్ర పథంలో నడిపిస్తున్నారని ఫోర్బ్స్ తెలిపింది. 1978లో కిరణ్ మజుందర్ షా బయోకాన్‌ను నెలకొల్పారు. ఆ తర్వాత కాలంలో ఆమె భారత్‌లో అత్యంత సంపన్న మహిళల్లో ఒకరుగా ఎదిగారు. బయోకాన్‌కు మలేషియాలోని జొహెూర్‌లో ఆసియాలోనే అతిపెద్ద ఇన్సులిన్ పరిశ్రమ ఉంది.

## ఈనెల 29న కొమరవెల్లి మల్లన్న కల్యాణం

(మొదటి పేజీ తరువాయి)

సెక్రటేరియట్‌లో మంత్రి సురేఖ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ గత సంవత్సరం కంటే మరింత వైభవోపేతంగా మల్లికార్జున స్వామివారి కల్యాణం, జాతరను నిర్వహించనున్నట్లు తెలిపారు.డిసెంబర్ 29 ఉదయం 10.45 గంటలకు మల్లికార్జున స్వామి వారి కల్యాణం జరగనుంది. జనవరి 19 నుంచి 10 వారాలపాటు మార్చి 23 వరకు జాతరను నిర్వహించేందుకు నిర్ణయించినట్లు మంత్రి సురేఖ ప్రకటించారు. ఈ దిశగా భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు.గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో పెట్టుకుని కల్యాణ వేదికను విశాలంగా తీర్చిదిద్దాలని ఈవోను మంత్రి సురేఖ ఆదేశించారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, అమ్మవార్లు బలిజ మేడలమ్మ, గొల్ల కేతమ్మలకు కిరీటాల తయారీ పనులపై ఆరా తీశారు. రూ. 9.776 కోట్లు ఎస్డిఎఫ్ నిధులు, రూ. 36.18 కోట్ల దేవాదాయ శాఖ నిధులతో చేపడుతున్న కార్యక్రమాలను ఈవో.. మంత్రికి వివరించారు. కిరీటాల తయారీ పనుల పురోగతిలో వున్నట్లు తెలిపారు. భక్తుల క్యూలైన్లు, బారికేడ్లు, ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు, సిసి కెమరాల నిఘా, వివిఐపిలకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు ఉండేలా చూడాలని మంత్రి సురేఖ దిశానిర్దేశం చేశారు. జాతర సమయానికి వేసవి కాలం రానుండటంతో భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు, నడిచే మార్గాల్లో మ్యాట్లు, వృద్ధులు, వికలాంగులు, గర్భిణులకు బ్యాటరీ వాహనాలు తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను సంపూర్ణంగా నిషేధించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రసాదం తయారీలో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలను పాటించాలని మంత్రి అధికారులకు సూచించారు. జాతర జరుగుతున్నన్ని రోజులు సాయంత్రాల్లో కళాబృందాలచే ఒగ్గుకథ వంటి జానపద కళారూపాలను ప్రదర్శించేలా సాంస్కృతిక శాఖకు ఆదేశాలివ్వాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. కల్యాణోత్సవానికి వారం రోజుల ముందే సర్వసన్నద్ధంగా వుండేలా కార్యాచరణను వెంటనే అమలుపరచాలని సూచించారు. కల్యాణంతో పాటు, జాతర జరిగినన్ని రోజుల దేవాలయాన్ని దేదీప్యమానంగా ముస్తాబు చేయడంతో పాటు భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు.

## చంపేస్తోన్న చలి పులి

(మొదటి పేజీ తరువాయి)

పొగమంచుతో విమానాల రాకపోకలపై ప్రభావం పడుతోంది. బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ వెళ్లే విమానాలు ఆలస్యం అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో పొగమంచు ప్రభావం రోజురోజుకీ ఎక్కువవుతోంది. ఇక మంచు ఎక్కువగా ఉండటంతో విమానాల రాకపోకలకు సైతం ఆటంకం కలుగుతోంది. ఆదిలాబాద్, అల్లూరి జిల్లాల్లో కనిష్ట స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రెండు రాష్ట్రాల్లోనూ కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువగా నమోదయ్యాయి. అటు ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగులలో అత్యల్పంగా 10 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రోజుల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.ఉత్తర, ఈశాన్య భారతం మీదుగా వీస్తున్న గాలుల ప్రభావంతో రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతోంది. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాసులను చలి వణికిస్తోంది.

రోజురోజుకూ పడిపోతున్న ఉష్ణోగ్రతల కారణంగా జిల్లా వ్యాప్తంగా మంచు కమ్మేసింది. ఆదిలాబాద్‌లో కనిష్ఠంగా 7.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

చలికి తోడు గాలులు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మరోవైపు హైదరాబాద్‌లో చలి పంజా విసురుతోంది. దీంతో నగర వాసులు బయటకు వచ్చేందుకు వణుకుతున్నారు.. ఉదయం 9 దాటినా చలి తీవ్రత కొనసాగుతోంది.

## జూన్ 15న నీట్ పీజీ పరీక్ష

(మొదటి పేజీ తరువాయి)

15వ తేదీన నీట్ పీజీ 2025 పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు నేషనల్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డు తన ప్రకటనలో పేర్కొంది. ఆ పరీక్షకు హాజరు కావాలనుకునే వారు వచ్చే ఏడాది జులై 31వ తేదీ నాటికి ఇంటర్న్‌షిప్ పూర్తి చేయాల్సి ఉంటుందని ఎన్‌బీఈ స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా సుమారు 52 వేల పీజీ సీట్లు ఉన్నాయి. వీటి కోసం సుమారు 2 లక్షల మంది ఎంబీబీఎస్ విద్యార్థులు పోటీపడు తున్నారు. మరోవైపు మెడికల్ విద్యా సంస్థల్లో జడలు విప్పుకొన్ని విలయతాండవం చేస్తున్న ర్యాగింగ్ భూతాన్ని అరికట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, 2021లో జారీ చేసిన నిబంధనలను తప్పని సరిగా అమలు చేయాలని దేశంలోని అన్ని వైద్య కళాశాలలను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆదేశించింది. సెంట్రల్ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీటెట్) డిసెంబర్ 2024 పరీక్ష నేడు జరగనుంది. ఇప్పటికే ఈ పరీక్ష నిర్వహణకు సంబంధించి సీబీఎస్సీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. వెబ్‌సైట్‌లో అడ్మిట్ కార్డులను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలతో వెబ్‌సైట్‌లో లాగిన్ అయ్యి అడ్మిట్‌కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సీట్ పరీక్షను ఓఎమ్మార్ ఆధారితంగా నిర్వహించనున్నారు. కాగా సీటెట్ పరీక్ష ప్రతి యేట రెండుసార్లు జరుగుతుందన్న సంగతి తెలిసిందే. ఈ పరీక్ష మొత్తం రెండు పేపర్‌లకు ఉంటుంది. మొదటి పేపర్ ఒకటి నుంచి ఐదు తరగతులకు బోధించాలనుకునే వారికి నిర్వహిస్తారు. రెండో పేపర్? ఆరు నుంచి తొమ్మిదో తరగతులకు బోధించాలనుకునే వారి కోసం నిర్వహిస్తారు. సీటెట్ స్కోర్ లైఫ్‌లాంగ్ వ్యాలిడిటీ ఉంటుంది.

దేశ వ్యాప్తంగా ఉన్న 20 ప్రధాన భాషల్లో ఈ పరీక్షను నిర్వహిస్తారు. సీటెట్ స్కోర్ కేంద్ర ప్రభుత్వం పరిధిలోని పాఠశాలల్లో ఉపా ధ్యాయ నియామకాలకు తప్పనిసరి. తెలుగు రాష్ట్రాల్లో యేటా వేలాది మంది సీటెట్ పరీక్షకు హాజరవుతుంటారు.

## మొగుడంపల్లిలో భారీగా డ్రగ్స్ పట్టివేత

(మొదటి పేజీ తరువాయి)

పట్టుబడిన డ్రగ్స్‌ను చిరాగ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాగా, లారీ డ్రైవర్, క్లీనర్ పరారైన్లు అధికారులు వెల్లడించారు.ఈ తనిఖీల్లో డీఆర్ఐ, నార్కొటిక్ డ్రగ్స్ కంట్రోల్, సెంట్రల్ విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. డ్రగ్స్‌ను ఎక్కడి నుంచి తీసుకెళ్తున్నారు, దీనివెనక ఎవరున్నారనే విషయమై ఆరాతీస్తున్నారు.

## గవర్నర్ గ్రీన్ సిగ్నల్..!

(మొదటి పేజీ తరువాయి)

జరిగాయని నిర్ధారించింది. నిబం ధనలకు విరుద్ధంగా విదేశీ సంస్థలను చెల్లింపులు జరగడాన్ని గుర్తించిన ప్రభుత్వం.. ఈ కుంభకోణంపై ఏసీబీ విచారణకు ఆదేశించింది.

దానితో ఏసీబీ అందుకు బాధ్యులైన ఇద్దరు ఐఏఎస్ అధికారులను ఏసీబీ విచారించింది. అయితే తాము కేటీఆర్ ఆదేశాల మేరకే నిధులు విడుదల చేశామని, వారు విచారణలో వెల్లడించారు. ఆ విషయాన్ని ఏసీబీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదిక సమర్పించింది. కేటీఆర్‌ను విచారించేందుకు అనుమతి ఇవ్వాలని అభ్యర్థించింది. దానితో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గవర్నర్ అనుమతి కోరుతూ లేఖ రాశారు. దాన్ని చాలాకాలం పెండింగ్‌లో పెట్టిన గవన్నర్, తాజాగా న్యాయనిపుణుల అభిప్రాయం కోరారు. వారు కేటీఆర్‌ను విచారించవచ్చని నివేదిక ఇవ్వగా, ఆ ఫైలుపై గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సంతకం చేశారు.

దానితో కేటీఆర్‌ను విచారిం చేందుకు ఏసీబీకి మార్గం సుగమం అయింది. ఆ మేరకు ఒకటిరెండురోజుల్లో కేటీఆర్‌కు నోటీసులిచ్చేందుకు ఏసీబీ సిద్ధమవుతోంది. విచారణ సందర్భంలోనే, కేటీఆర్‌ను అరెస్టు చేసేందుకు దాదాపు రంగం సిద్ధమ యినట్లే. తనపై విచారణ, అరె స్టుకు అటు కేటీఆర్ సైతం మానసికంగా సిద్ధంగానే ఉన్నట్లు కనిపిస్తున్నారు. జైల్లో యోగా చేసి పూర్తి ఫిట్‌నెస్‌తో బయటకు వచ్చి, అధికారంలోకి వస్తామని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.





## విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ కలిగి ఉంటే..

# లక్ష్యాలను సాధిస్తారు..!

**- యాదగిరిగుట్ట మండలం కాచారం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ**

యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య): హర్యానా గవర్నర్ బండారు దత్తత్రేయ యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలం రామలా జెడ్ పిహెచ్ఎస్ కాచారం ఉన్నత పాఠశాల యందు వడ్డె మహదేవ్ " ఫౌండేషన్ ఉపేందర్ ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లీష్ బుక్స్ను పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా: విచ్చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో సమేకమై వివిధ ప్రశ్నలు అడగడం జరిగింది. విద్యార్థులంతా ఉదయాన్నే మేల్కొనాలని, వ్యాయామాన్ని తన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. తదుపరి విద్యార్థులను కూడా వారి సందేహాలు, ప్రశ్నలను అడగమని కోరారు.. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలకు లహరి గోడ, సైన్స్ ల్యాబ్ కంప్యూటర్స్ ఏర్పాటు చేయాలి గవర్నర్ను కోరారు.

తదనంతరం విద్యార్థులకు విద్య యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. ఎప్పుడైనా.. ఎవరినైనా అదేగే మనస్తత్వం ఉండ కూడదు. ఇచ్చే మనస్తత్వం ఉండాలని సూచించారు. విద్యార్థులు ఆత్మహత్య సంతో ఉన్నపుడే భవిష్యత్తులో అనుకున్నది సాధించ గలుగుతారని, తన చిన్ననాటి అనుభవాలను తెల్పుతూ విద్యా ర్థులలో స్ఫూర్తిని నింపారు. విద్యార్థుల కోరిక మేరకు కోరికలను వడ్డె మహదేవ్ ఫౌండేషన్ ద్వారం మీకు అన్నీ సమకూర్చుతానని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయు లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను

# ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుంది...

**ప్రభుత్వ సౌకర్యాలను వినియోగించుకుని అవి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలి**

**- జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో ఎమ్మెల్యే కుంభం**

యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య): విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టాన్ని చూసి పరిష్కార దిశగా ఆలోచించి, వినూత్న ఆవిష్కరణలు చేయడం హర్షణీయం అని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయగిరిలోని విద్యాజ్యోతి ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన-2024-25 మరియు జిల్లాస్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన - 2023-24 కార్యక్రమం ముగింపు సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని, ఇంకా మున్ముందు మరిన్ని అబ్బురపడే ఆవిష్కరణలు చేసే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు.

ఉపాధ్యాయులు వినూత్నంగా ఆలోచించే విద్యార్థులను వెన్ను తట్టి ప్రోత్సహించి వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖాధికారి కె.సత్యనారాయణ అన్నారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా ఎదగాదానికి ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. సైన్స్ ఫెయిర్ విజయవంతం కావడం కోసం కృషి చేసిన అధికారులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులను ఆయన అభినందించారు.

రెండు రోజుల ప్రదర్శనలో 118 ఇన్స్పైర్ ప్రాజెక్టులు,215 సైన్స్ ఫెయిర్ ప్రాజెక్టులు ప్రదర్శించారు. జిల్లా సైన్స్ ఫెయిర్





సెకండ్ ప్రైజ్ ను సాధన హై స్కూల్ తొమ్మిదో తరగతి విద్యార్థి అందే ప్రశాంత్ అందుకున్నారు.వాటిలో నుండి 12 ఇన్స్పైర్ ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయబడ్డాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సి ఈ ఓ శోభారాణి, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,విద్యా శాఖ సహాయ సంచాలకులు ప్రశాంత్ రెడ్డి,జిల్లా సైన్సు అధికారి రాజశేఖర్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

**రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయబడ్డ ఇన్స్పైర్ ప్రాజెక్టులు:**

1. మంగళ్‌పల్లి రేఖ, ZPHS దూదివెంకటాపూర్ (ఫార్మర్ ఫ్రెండ్లీ పోర్టబుల్ డ్రమ్ సీడర్)
2. మిట్టపల్లి స్ఫూర్తి, ZPHS కూనూర్,(బరువులేని పిల్లల బ్యాగ్)
3. సింగం వివేక్ వర్ధన్, ప్రభుత్వ హై స్కూల్ బగాయత్ భోంగీర్ (GSM ఉపయోగించి వాహనం యొక్క దొంగతనానికి సూచన)
4. ఎల్. మహిపాల్, ZPHS మరియాల (వికలాంగులకు ఉపయోగ పడే బస్సు)
5. ఎరవల్లి శివతేజ, ZPHS రామలింగంపల్లి, (సరీసృపాల కాటును నివారించడానికి సౌండ్ బజర్‌తో కూడిన కొడవలి)
6. బాతరాజు శివరామ్ చరణ్, బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ (ఎకో ఫ్రెండ్లీ గ్రెయిన్స్ ప్రొటెక్టర్)
7. కందుకూరి నందిని, జోసెఫ్ వెబర్ హై స్కూల్ (సౌరశక్తితో నడిచే బహుళ ప్రయోజన వ్యవసాయ యంత్రం)
8. జి.ధనశ్రీ, ZPHS అడ్డగూడూరు (వరి రైతుల కోసం స్మార్ట్ మరియు సింపుల్ డ్రమ్ సీడర్)
9. ఇంద్రపాల వైష్ణవి, ZPHS నెమిల, రాజపేట మండలం (ఎరువుల లక్ష్యం లేకుండా కీటకాలను చంపే విద్యుత్ యంత్రం)
10. బోల్ల సంజయ్ కుమార్ రెడ్డి, ZPHS రాజాపేట (కల్వర్టులపై నీటి ప్రవాహం నుండి రక్షించే పరికరం)
11. పబ్బు భావన, తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్, వలిగొండ (వ్యవసాయంలో రైతులకు తక్కువ ఖర్చుతో కూడిన డెకార్టికేటర్)
12. బట్టు పల్లవి, MPUPS తురకపల్లి, వలిగొండ (IR సెన్సార్ ఉపయోగించి ప్రమాద నివారణ పరికరం)

# తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర సదస్సు కరపత్రం ఆవిష్కరణ

వలిగొండ డిసెంబర్ 13 (వార్తా వేదిక సూర్య): ఈనెల 21న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉద్యమ కళాకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర సదస్సు జయప్రదం చేయా లని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం ఉద్యమ కళాకారుల కరపత్రాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ఉద్యమ కళాకారులది అగ్రస్థానమని, మాట ఆట, పాటలతో గ్రామ గ్రామాన తిరిగి మహానగరం వరకు విస్తరించి ధూం దాం లతో ఆంధ్ర పెత్తందారుల పాలనకు చరమగీతం పలికి స్వరాష్ట్ర సాధనలో ప్రత్యేక స్థానం పొందిన వారు కళాకారులని ఆయన అన్నారు. ఉద్యమ కళాకారుల సదస్సుకు జిల్లాలో నలుమూలల నుండి ఉద్యమ కారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోకన్వీనర్ శీలం స్వామి, యాదాద్రి భువనగిరి ఉద్యమకారుల ఫోరం గౌరవ అధ్యక్షులు కళ్లెం లక్ష్మారెడ్డి, జిల్లా ఉద్యమ కళాకారుల కన్వీనర్ మల్లం వెంకటేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, మండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ గౌడ్,



మండల ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి శ్రీనివాస్, బత్తిని సత్యనారాయణ, అరూర్ మాజీ సర్పంచ్ జినుకల దానయ్య, ఉద్యమకారుల ఫోరం జిల్లా నాయకుడు ఎండి ఇమామ్ కొండూరు సత్తయ్య, దండ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయ చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేసిన ఎండి ఆ వైస్ ఊర్ రహిమాన్ చిస్తీ

**- శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,ఎమ్మెల్యే కుంభం**

యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఎండి అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తీ ప్రమాణ స్వీకారం చేసినారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు కే గంగాధర్ , భువనగిరి







మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎండి రియాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం సుధీర్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి, బోనగిరి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కూర వెంకటేశం , ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుండి జిల్లా మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నూతన చైర్మన్ ను ఘనంగా సన్మానించారు.






**జిట్టా బాలకృష్ణారెడ్డి విగ్రహావిష్కరణ**

# గోడపత్రిక విడుదల

వలిగొండ డిసెంబర్ 13 (వార్తావేదిక సూర్య): తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు, స్వర్గీయ జిట్టా బాలకృష్ణారెడ్డి జయంతి సందర్భంగా నేడు బీబీనగర్ పట్టణంలో జరగనున్న ఆయన విగ్రహావిష్కరణ గోడ పత్రికను తెలంగాణ ఉద్యమ నాయకులు, జిట్టా అభిమానులు శుక్రవారం మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు కళ్లెం లక్ష్మారెడ్డి, కంకల కిష్టయ్య, చిలుకూరి సత్తిరెడ్డి, శీలం స్వామి, జోగు అంజయ్య, బత్తిని రవీందర్, బొల్లు శ్రీనివాస్, నానచర్ల రమేష్, కొండూరు సత్తయ్య, మస్కు నరసింహ, అంబటి మోహన్, బత్తిని సత్యనారాయణ, కాసుల వెంకన్న, పబ్బు స్వామి, దండు మల్లికార్జున్, కూర వెంకటేశం, బత్తిని బిక్షపతి, కొండూరు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

**వేములకొండ మత్స్యశాఖ**

# ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

వలిగొండ డిసెంబర్ 13 (వార్తా వేదిక సూర్య): మండల పరిధిలోని వేములకొండ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల నోటిఫికేషన్ ను ఎన్నికల అధికారి బి శ్రీనివాస్ శుక్రవారం జారీ చేశారు. ఈనెల 17,18,19 తేదీలలో నామినేషన్లు 20న పరిశీలన 21న ఉపసంహరణ ఉంటుందని ఈనెల 26న పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఎన్నికల అధికారి బి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

**ఆటోమొబైల్ షాప్‌ను**

# ప్రారంభించిన సీఎం రెడ్డి

వలిగొండ డిసెంబర్ 13 (వార్తా వేదిక సూర్య): మండల పరిధిలోని అరూరు గ్రామంలో గల సిఎన్ఆర్ గోల్డెన్ సిటీ వెంచర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శివ మల్లికార్జున ఆటోమొబైల్ షాపును శుక్రవారం ప్రముఖ పారిశ్రామికవేత్త బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిఎన్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు



నాణ్యమైన సేవలు అందించాలని నాణ్యమైన సేవలు అందించినప్పుడే వినియోగదారుడు సంతృప్తి చెందుతాడని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జినుకల దానయ్య, జినుకల నారాయణ, మత్స్యగిరి, కొత్త రామచందర్, ఆలకుంట్ల దయాకర్, జినుకల కృష్ణ, రెబ్బాస్ నరేష్, జినుకల వెంకటేష్, నవీన్, అరూరు బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల బిక్షపతి, సోషల్ మీడియా కన్వీనర్ సింగనబోయిన కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**లోక్ అదాలత్‌లను**

# వినియోగించుకోవాలి

**- సీనియర్ సివిల్ జడ్జి ఏం ఉషశ్రీ**

రామన్నపేట :డిసెంబర్ 13 (వార్తా వేదిక సూర్య): రామన్నపేట కోర్టు ఆవరణలో శనివారం జరిగే నేషనల్ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి ఎం ఉషశ్రీ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ శిరీషలు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు భారత దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నేషనల్ లోక్ అదాలతో వివిధ రకాలైన కేసులు బ్యాంకు, బిఎస్ఎన్ఎల్, క్రిమినల్ ,సివిల్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఫ్రీ



లిటిగేషన్ ,అనేక రకాల కేసులను లోకదాల త్ ద్వారా ప్రజలు, బ్యాంక్, బిఎస్ఎన్ఎల్, పోలీస్, డిపార్ట్మెంట్ లు ప్రజలలో వచ్చే లిటిగేషన్స్ తగ్గించేందుకు కృషి చేయాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై మల్లయ్య ,లీగల్ ఎయిడ్ ప్యానల్ లాయర్ మామిడి వెంకట్ రెడ్డి, కోర్టు సూపరిండెంట్లు నారగోని గంగాభవాని, బాలగోని శివరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలిండియా లాయర్స్ యూనియన్ ఐలు
# రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మామిడి వెంకట్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య):** ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్( ఐ లు) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మామిడి వెంకట్ రెడ్డిని హైదరాబాదులో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల ను నిరంతరం అధ్యయనం చేస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. 2019 తర్వాత బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణలో నమోదు చేసుకున్న న్యాయవాదులకు హెల్త్ కార్డులు ఇప్పటివరకు జారీ చేయలేదని వెంటనే న్యాయవాదు లందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. విశాఖ జడ్జిమెంట్ లోని గైడ్ లైన్స్ ను అమలు చేయాలని, మహిళా న్యాయవాదులకు మెటర్నిటీ, వేసెక్టమీ, లకు హెల్త్ కార్డులను అమలు చేయాలని హెల్త్ కార్డు లేని మహిళలందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, అన్ని బార్ అసోసియేషన్స్ లో ప్రత్యేక మహిళా బార్ రూమ్ లను ఏర్పాటు చేయాలని కోరారు. న్యాయవాదుల పై నిరంతరం జరుగుతున్న దాడులను అరికట్టాలంటే న్యాయవాద రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని వారు కోరారు. వృత్తిలోకి నూతనంగా వచ్చిన జూనియర్ న్యాయవాదులకు 5000 స్టైఫండ్ ఇవ్వాలని కోరారు వివిధ కోర్టు ల లో ఖాళీగా ఉన్న ఆఫీసర్,స్టాఫ్ ను వెంటనే భర్తీ చేయాలని ఆయన కోరా రు. జిల్లాలోని వివిధ కోర్టు లకు సొంతభవనాలు లేక న్యాయవాదులు, ఉద్యోగులు, క్లైంట్లు, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని సొంత భవనాలను త్వరి తగతిన నిర్మించాలని ఆయన కోరారు.

## లంబాడి రైతు ప్రాణం పోతున్నసంకెళ్లు వేసుకొని తీసుకెళ్లిన
# రాష్ట్ర ప్రభుత్వం తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం..

- హిర్య నాయక్ ఏమన్నా అయితే ప్రభుత్వమే బాధ్యత వహించాలి
- మా భూములు ఇవ్వము అన్నందుకే మాపై కక్షగట్టి మమ్ములను జైలు పాలు చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్.
- లంబాడీలు అంటే ఇంత చిన్న చూపా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి.
- ధరావత్ రాజు నాయక్ జిల్లా అధ్యక్షులు లంబాడి హక్కుల పోరాట సమితి డిమాండ్



**చౌటుప్పల్, డిసెంబర్ 13 (వార్త వేదిక సూర్య):** లగచర్ల పులిచర్ల కుంట తండా కు చెందిన హీర్య నాయక్ మా భూములు ఇవ్వము అన్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా లంబాడీలపై భగవతి ఏదోరకంగా భయభ్రాంతులకు గురి చేసి భూములను తీసుకోవాలని తన అన్న తిరుపతిరెడ్డి తో ప్రైవేట్ సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకొని లంబాడి తండాలపై అక్కడి గిరిజన లంబాడీలపై భయభ్రాంతులకు గురిచేసి శాంతి యుతంగా నిర్వహిస్తున్న తమ పోరాటాన్ని ఏదో రకంగా హింస మార్గంలో వచ్చేటట్టు చేసి వారిని భయభ్రాంతులకు గురిచేసి పోలీసులు కేసులు పెట్టించి పోలీస్ స్టేషన్లో రాత్రి మొత్తం చిత్రహింసలు గురిచేసి విపరీతమైన కొట్టి వారిని భయపెట్టి జైల్లో పెట్టి వారిని హింసించి వాళ్ళ భూములు లాక్కోవాలని చేస్తున్న ప్రయత్నాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వం అంటే ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల ప్రజలకు అండగా ఉండాలి కానీ భయభ్రాంతు లకు గురిచేసి వారి ప్రాణాలతో చెలగాటం మారడం ఎంతవరకు సమాజము లగచర్ల రైతు పై ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టింది హార్ట్ ఎటాక్ వస్తే హడావుడిన ఆసుపత్రికి తీసుకెళ్లాలి కానీ (బేడిలు) సంకెళ్లు వేసుకొని వారిని (దవఖానకు) హాస్పిటల్ తీసుకెళ్లడం అంటే ఏ విధంగా ఉందో ఈ ప్రభుత్వం తీరు మనకు అర్థ మవుతుంది.

మానవత్వాన్ని మరిచిపోయి ఒక మృగంలాగా ప్రవర్తిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం, లంబాడి రైతు హిర్యా నాయక్ కు ఏమన్నా జరిగితే పూర్తి బాధ్యత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి వహించాలని, వెంటనే లంబాడి రైతులను బేషరతుగా విడుదల చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి డిమాండ్ చేస్తున్నది, ఫార్మా విలేజ్ పేరుతో జీవోలను జారీ చేసిన ప్రభుత్వం ఆ జీవులను వెనక్కి తీసుకున్నది, కనుక వెంటనే లగాచర్ల బాధిత లంబాడి రైతులను బేశరథుగా విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని లంబాడి హక్కుల పోరాట సమి తి డిమాండ్ చేస్తున్నది.



## జిల్లా గ్రంథాలయ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన చౌటుప్పల్ మండల కాంగ్రెస్ నాయకులు

**చౌటుప్పల్, (వార్త వేదిక సూర్య):** జిల్లా గ్రంథాలయ చైర్మన్ ప్రమాణ స్వీకారో త్సవ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండలం



కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎండి అవాయిస్ ఉర్ర హ్మాన్ చిస్తి శుక్రవారం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరైనటువంటి గ్రంథాలయ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రియాజ్ మరియు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటే శ్వర్లు శాలువాలతో సత్కరించి జిల్లా గ్రంథా లయ చైర్మన్ అవాయిస్ చిస్తికి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు సత్కరిం చిన వారిలో చౌటుప్పల్ మండల నియోజక వర్గ నాయకులు ఎస్కే జానీ బాబు మాజీ వార్డు మెంబర్, మును గోడు నియోజక వర్గ మైనార్టీ అధ్యక్షులు ఎండి రఫీ, మండల మైనా రిటీ నాయకులు ఎండి ఆరిఫ్, ఎండి ఫరాజ్, ఎండి రియాజ్ తదితరులు పాల్గొన్నారు.







## వ్యవసాయాన్ని పండగల మార్చే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

**- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**జగిత్యాల, (వార్తా వేదిక సూర్య):** వ్యవసాయాన్ని పండగలా మార్చే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంతీయ పరిశోధన స్థానం పోలాసలో వజ్రో త్సవాలకు హాజరై, వ్యవసాయ కళాశాల విద్యా ర్థులు ఏర్పాటు చేసిన స్టాళ్ళను పరిశీలించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులకు ప్రశంసాపత్రాలు అందజేసి, ఉత్తమ రైతులను సత్కరించిన విప్ అడ్లురి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డిలు కలిసి స్టాళ్లను ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో ఏడిఆర్ రఘురాం, శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, సత్య ప్రసాద్, కోటే శ్వర రావు, అధ్యాపకులు, ,రైతులు, విద్యా ర్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.












## విశ్వహిందూ పరిషత్ భువనగిరి నగర పట్టణ అధ్యక్షులుగా కందికొండ సహదేవ్, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్‌గా సాల్వీర్ వేణు

**యాదాద్రి భువనగిరి బ్యూరో, (వార్త వేదిక సూర్య):** విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ బ్రాహ్మణవాడ శివాలయంలో విశ్వహిందూ పరిషత్ సమావేశం శుక్రవారం జరిగింది. పట్టణ విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులుగా కందికొండ సహదేవును. యాదాద్రి భువనగిరి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ గా సాల్వేరు వేణును నియమిస్తూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పొత్నక్ రాఘవేందర్ మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ కార్యకలాపాలు మన జిల్లాలో గ్రామ గ్రామానికి విస్తరించడానికి కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. డిసెంబర్ 31 వరకు పరిషత్ కార్యక్రమాల విస్తరణ కోసం ధర్మ రక్షా నిధి ప్రతి హిందువు సమర్పించి విశ్వహిందూ పరిషత్ హిందూ సమాజాన్ని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర సహకార్యదర్శి తోట భాను ప్రసాద్ యాదాద్రి జిల్లా కోశాధికారి చామ రవీందర్ సామాజిక సమరసత ప్రముఖ్ కేమోజు మల్లికార్జున చారి పట్టణ ప్రచార ప్రముఖ్ బింగి భరత్ కుమార్ బజరంగ్దళ్ పట్టణ కన్వీనర్ నమిలే నవీన్ కోకన్వీనర్ జడల అక్షయ్ పోత్నక్ శివ నగర సంఘటన కార్యదర్శి పూస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారుద.

## మజ్దూర్ యూనియన్ అధిక మెజార్టీతో విజయోత్సవం

**మారేడ్‌పల్లి, (వార్త వేదిక సూర్య):** డిసెంబర్ దక్షిణ మధ్య రైల్వే యూనియన్ల ఎన్నికల సమరంలో మజ్దూర్ యూనియన్ ఘన విజయం సాధించి విజయోత్సవ ర్యాలీని టపాకాయలు కాలుస్తూ కార్మికు లందరూ సంతోషంగా చిందులు వేస్తూ కొనసాగించారు ఈ సందర్భంగా యూనియన్ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ శంకర్రావు మాట్లాడుతూ ధన్యవాదాలు తెలుపుతూ కార్మికులకు ఎలాంటి సమస్యలు ఉన్న వాటిని రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయడం జరుగుతుందని సికింద్రాబాద్ జోనల్ డివిజన్ కార్మికులు మజ్దూర్ యూనియన్ మీద నమ్మకంతో ప్రత్యర్థి ఎంప్లాయిస్ సంఘ్





యూనియన్ పై 3,105 ఓట్ల మెజార్టీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో జోనల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ అసిస్టెంట్ జోనల్ సెక్రెటరీ ఉదయ్ భాస్కర్, సరోజినీ రెడ్డి, పిల్లలమర్రి రవీందర్, ఖాజా బాబా, సంజీవయ్య, సి సి ఎస్ ప్రెసిడెంట్ చిలుకు స్వామి, నాగలక్ష్మి సెక్రటరీ సంజీవరెడ్డి అసిస్టెంట్ సెక్రటరీ యోగేష్ వైస్ చైర్మన్ బాబురావు, కార్మిక నాయకులు శ్రీనివాస్, గజ్జి గంగారాం యాదవ్ కార్మికులు సిబ్బంది అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరిని సన్మానం

**గణం నర్సింహ్మా కురుమ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి,**

**విరమల్ల లింగయ్య గౌడ్ బీసీ జర్నలిస్ట్స్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు**

**చౌటుప్పల్, డిసెంబర్ 13 వార్త సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులు, కవులు- కళాకారులను గుర్తించ బడిన శుభ సందర్భంలో గణం నర్సింహ్మా కురుమ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరిను జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసి, శాలువాతో సన్మానం చేసి, బొకే అందచేసి హార్థిక శు భాకాంక్షలు తెలియజేయడం జరిగిందని మీడియాకు తెలియచేసిన ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు మరియు ధన్యవాదములు తెలియజేశారు. ఈరోజు ఫ్యూచర్ సిటీలో 300 గజాలు ఇంటి స్థలం తో పాటు కోటి రూపాయల నగదు తామ్ర పత్రము అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షం వ్యక్తం చేశారు.



## ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే అయిలయ్యకు వినతి పత్రం
# అందజేసిన టీజేయు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్

**యాదగిరిగుట్ట మండలం, (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ గృహ పథకం క్రింద జర్నలిస్ట్ లకు మొదటి ప్రాధాన్యత కల్పిం చాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు వినతి పత్రం అందజేసిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్. షానూర్ బాబా.. ఈ సంద ర్భంగా జిల్లా అధ్యక్షులు షానూర్ మాట్లాడుతూ వర్కింగ్ జర్న లిస్టులకు నివాస యోగ్యకరమైనటువంటి ఇండ్ల స్థలాలు అందజేసి, ఇందిరమ్మ గృహ పథకంలో మొదటి ప్రాదా న్యత కల్పించి ఇండ్లు కట్టించి ఇవ్వాలని, చాలామంది జర్నలిస్టులు అద్దె గృహాల్లో ఉంటూ దయనీస్థితిలో జీవనం సాగిస్తున్నారని తెలిపారు.

ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా ఉంటుందని గృహ పథకంలో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు

వారితో పాటు జర్నలిస్ట్లు వెంకటేష్, హనుమంతు, సందీప్ రెడ్డి, సంతోష్, నరేందర్ పాల్గొన్నారు.

## జానపద కళల పట్టభద్రులకు గురుకుల పాఠశాల మ్యూజిక్ టీచర్ మాదిరిగా
# డీఎస్సీలో కూడా మ్యూజిక్ టీచర్‌గా అవకాశం కల్పించాలి

**- యాదాద్రి భువనగిరి జిల్లా యూనివర్సిటీ విద్యార్థి కరుణాకర్**

**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య):** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఎం ఎ / యం పి ఎ జానపద మరియు వివిధ కళల శాఖలో పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ నియమాకాలలో జాబ్ క్యాలెండర్ ప్రకారం రాబోవు డీఎస్సీ నోటిఫికేషన్ లో మ్యూజిక్ టీచర్ గా అవకాశం కల్పించాలని యూనివర్సిటీ విద్యార్థులు రాష్ట్ర గిరిజన సహకార ఆర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ బెల్లయ్య నాయక్ గారికి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. కాగా 1989 నుండి తెలుగు యూనివర్సిటీ లో కళల పీజీ ,యం.ఫీల్ మరియు పి.యచ్ డి చేసి ఎలాంటి ఉపాధి అవకాశాలు లేక జీవితాలు దుర్భరమైనాయి అని తెలియజేస్తూ గురుకుల నోటిఫికేషన్ మరియు సంబంధిత పాత్రలను వివరిస్తూ వినతి పత్రం అందించడం జరిగింది. వారు స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేసి న్యాయం జరిగే విదంగా చూస్తాను అని హామీ ఇచ్చారని జేరిపోతుల కరుణాకర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ విద్యార్థులు నల్ల మహేందర్ , మాదుగుల వెంకట్ స్వామాట్ మరియు జేరిపోతుల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



శనివారం
14, డిసెంబర్ 2024

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో అల్పాహారం అందజేత

◆ బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు రమేష్ నాయక్

**దేవరకొండ డిసెంబర్ 13 న్యూస్ (వార్త వేదిక సూర్య):** దేవరకొండ పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో అల్పాహారంనికి సంబందించిన విషయాన్ని పాఠశాల ఉపాధ్యాయులు బృందం బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్య రమేష్ నాయక్ గారిని కోరగా వెంటనే స్పందించి పదోవ తరగతి చదువుతున్న విద్యార్థులు అల్పాహారానికి అయ్యే ఖర్చులు ఇస్తానని ఆయన ఆమె ఇవ్వడం జరిగినది దాదాపు నాలుగు నెలల పాటు అందించడం అవుతుంది ఈ కార్యక్రమంలో దేవరకొండ MEO జడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల హెడ్ మాస్టర్ మరియు అధ్యాపక బృందం విద్యార్థినులు తదితరులు పాల్గోన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి : సిపిఎం

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 13(వార్తా వేదిక సూర్య):** ఇందిరమ్మ ఇండ్లు సర్వే రాజకీయాలకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని, నిరుపేదలను గుర్తించి ఇండ్లు ఇవ్వాలని,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యండి సలీమ్, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్యలు డిమాండ్ చేశారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలో సుందరయ్య భవన్ లో జరిగిన విలేకరుల సమావేశం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు వస్తాయని ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు అని అన్నారు నిరుపేదలు ఇండ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు




అని అన్నారు ప్రజలు ప్రభుత్వం ఇండ్లు ఇస్తామని మొబైల్ యాప్ ద్వారా సర్వే చేసి ఇస్తామని ప్రభుత్వం చెప్పడంతో ప్రజలు ఇండ్ల దగ్గరే ఉండి అధికారులు ఎప్పుడు వస్తారని ఎదురుచూస్తున్నారు. సర్వేయర్లను ఎక్కువ పెట్టి సర్వే చేయించి ఇల్లు ఇవ్వాలన్నారు. సర్వేకు అధికారులు వచ్చినప్పటికీ నెట్వర్క్ రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో కొత్త రేషన్ కార్డులు ఈ ప్రభుత్వము ఇవ్వలేదని అన్నారు. రేషన్ కార్డు లేనివారికి కుటుంబంలో ఉన్న రేషన్ కార్డునే ఆధారం చేసి లబ్ధిదారుడిగా ఎంపిక చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ,దండెంపల్లి సరోజ, గాదె నర్సింహా, కోట్ల అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చందనపల్లిలో ఉన్న డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాటి

**నల్లగొండ డిసెంబర్ 13 (వార్త వేదిక సూర్య):** డంపింగ్ యార్డుల ద్వారా సాధ్యమైనంత ఎక్కువ వర్మి కంపోస్టు తయారీకి కృషి చేయాలన. ఇందుకుగాను నూటికి నూరు శాతం తడి చెత్త, పొడి చెత్తలను సేకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.శుక్రవారం నల్గొండ మున్సిపాలిటీ పరిధిలోని చందనపల్లి లో ఉన్న డంపింగ్ యార్డ్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ వల్ల తాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలని, డంపింగ్ యార్డ్ లో చెత్త లేకుండా ఎప్పటికప్పుడు వర్మి కంపోస్టు తయారుపై దృష్టి సారించాలని



చెప్పారు. డంపింగ్ యార్డ్ ద్వారా చెత్త రీసైక్లింగ్, డిస్పోస్ చేయడంపై సూచనలు చేశారు. డంపింగ్ యార్డ్ పక్కనే ఉన్న స్థలంలో స్లాటర్ హౌస్ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించారు. స్లాటర్ హౌస్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కేటాయించడం జరుగుతుందని మున్సిపల్ అధికారులకు ఆమె తెలిపారు.
అనంతరం జిల్లా కలెక్టర్ శేషమ్మ గూడలో ఉన్న సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను సైతం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,ఆర్డీవో అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తహసిల్దార్ శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.







# లోకంలో ప్రభువైన ఏసుక్రీస్తు ప్రపంచ శాంతి కోసం అవతరించాడు

### హాజరైన మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావు

### వందమంది కళాకారులచే క్రిస్మస్ పర్వదినాన్ని వివరిస్తూ ప్రదర్శన

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 13(వార్తా వేదిక సూర్య):** ప్రపంచ శాంతి కోసం ప్రభువైన ఏసుక్రీస్తు లోకంలో అవతరించాడని తెలంగాణ మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావు అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సియాన్ యూత్, గ్లోబల్ క్రిస్టియన్ ఎంపవర్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ కంటాట సెమీ క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. డిసెంబర్ మాసంలో క్రైస్తవులంతా గొప్పగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని ప్రపంచ శాంతితో పాటు సమానత్వాన్ని బోధించేందుకు క్రీస్తు ఎంతగానో పాటుపడ్డారని చెప్పారు. నల్గొండ పట్టణంలో క్రిస్మస్ కంటాట ప్రదర్శనను నిర్వహించడం అభినందనీయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా క్రైస్తవుల సమస్యల సాధన కోసం కృషి చేస్తుందని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు.
రాబోవు రోజులలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సియాన్ యూత్ సభ్యులను కోరారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి పంచిపెట్టారు. వందమంది కళాకారులచే క్రిస్మస్ పర్వదినాన్ని వివరిస్తూ నిర్వహించిన ప్రదర్శన ఎంతగానో ఆకట్టు కుంది. కార్యక్రమంలో సియాన్ యూత్ సభ్యులు ప్రేమ్, ప్రదీప్, ప్రవీణ్, ప్రేమ్ కుమార్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రేఖల భద్రాద్రి, పాస్టర్లు ఐజాక్ రామ్, మోజెస్, సమర్పన్ కుమార్, డేవిడ్ రాజు, క్రిస్మస్ కాంటాట సభ్యులు హిమచంద్, సురేష్ కళాకారులు పెద్ద ఎత్తున ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






# సమగ్ర శిక్షా ఉద్యోగులందరిని రెగ్యులర్ చెయ్యాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం**

**నల్లగొండ డిసెంబర్ 13( వార్త వేదిక సూర్య):** ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు విద్యా శాఖ లోని సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల అందరిని రెగ్యులర్ చెయ్యాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు, నల్గొండ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయము ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిర్వాధిక సమ్మె శుక్రవారం నాటికి నాల్గవ రోజుకు చేరుకుంది.

ఈ సందర్భంగా.. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం నిరవధిక దీక్ష శిబిరానికి చేరుకొని సంఘీభావం తెలియజేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యాశాఖలోని సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులుగా రాష్ట్రవ్యాప్తంగా 19300 మంది జిల్లాలో దాదాపుగా 1100 మంది వివిధ విభాగాలుగా పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. గత 20 సంవత్సరాలుగా విద్యాశాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ ఉన్నారని. సరైన వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నారని వీరి నాయనా డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు, లిగత సంవత్సరం 13 న హన్మకొండలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు విద్యా శాఖ లోని సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల అందరిని రెగ్యులర్ చెసి ఆలోపు తక్షణమే పే స్కెల్ ను అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు.

20 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో శ్రమ దోపిడీకి గురి అవుతున్నారని, వారి విలువైన జీవిత కాలం మొత్తం ప్రభుత్వాలు దోచుకున్నాయని, పెరిగిన నిత్యావసర ధరల వలన బ్రతకలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, భారత దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి - సమాన వేతనం వెంటనే అమలు చెయ్యాలని వేడుకున్నారు, ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షల సౌకర్యం కల్పించి 3. సమగ్ర శిక్ష ఉద్యోగులలో 61 సంవత్సరాల నుండి పదవి విరమణ చేసిన వారికి బెనిఫిట్స్ కింద 25 లక్షలు ఇవ్వాలన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధులుగా రాష్ట్ర అసోసియే ప్రెసిడెంట్ క్రాంతికుమార్, రాష్ట్ర కార్యదర్శి కంచర్ల మహేందర్, గౌరవ సలహాదారులు డి. నీలాంబరి సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి , కోశాధికారి పుష్పలత , సాయిల్ , ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు,ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు,బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి వెంకటేశ్వర్లు,ధార వెంకన్న, శ్రీనివాస్, వి రమేష్, వసంత, సుజాత, నిరంజన్, వెంకటకృష్ణ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



# బీటీ రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ డిసెంబర్ 13 న్యూస్ (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గంలోని డిండి మండల పరిధిలోని డిండి PWD రోడ్డు నుండి రాస్య తండా గ్రామం వరకు నూతనంగా ఏర్పాటు చేసిన బీటీ రోడ్డు పనుల శంఖుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,బీటీ రోడ్డు పనులను పార్టీ శ్రేణులు మరియు అధికారులతో కలిసి శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. అనంతరం ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు.
ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే మాట్లాడుతూ :తాను శాసన సభ్యునిగా గెలిచిన అనతి కాలంలోనే దేవరకొండ నియోజకవర్గంలో అన్ని మండలలను CM రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పెద్దలు జానా రెడ్డి నల్గొండ MP శ్రీ రఘువీర్ రెడ్డి సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తాను శాయశక్తుల కృషి చేస్తున్నానని అన్నారు.
ఇటీవల కాలంలో గిరిజన తండాలకు రోడ్లు, మంచినీటి సౌకర్యంతో పాటు డిండి మండలంలోని



పలు గ్రామలలో సిసి రోడ్డు & బీటీరోడ్లను మంజూరు చేసి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు.
అదేవిధంగా అన్ని గ్రామాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జరుగుతుందని అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,మండల పార్టీ అధ్యక్షులు రాజేష్ రెడ్డి,బాధ్య నాయక్,ముఖ్య నాయకులు యాదగిరి రావు,వెంకట్ రెడ్డి,రామ్ కిరణ్,నాగర్జున రెడ్డి,ఆనంద్ రెడ్డి, రెక్యా నాయక్, లోఖ్యా నాయక్, లక్పత్తి నాయక్, మహమ్మద్ అలీ,శంకర్ నాయక్, రాజు,రవి, ముడావత్ గోపాల్ నాయక్,షశిందర్ రెడ్డి, రాంరెడ్డి,రామ చంద్రయ్య, ఎంపిడిఓ వెంకన్న, తహసీల్దార్ ఆంజనేయులు,యువ నాయకులు బాబు రామ్ నాయక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు అంజనేయ స్వామీ అనుగ్రహం పొందాలి

### దేవరకొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ కౌన్సిలర్ విరామోని అంజి గౌడ్

**దేవరకొండ డిసెంబర్ 13 న్యూస్ (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ పట్టణంలో ప్రతి ఒక్కరు అంజనేయ స్వామీ అనుగ్రహం పొందాలి అని దేవరకొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ కౌన్సిలర్ విరామోని అంజి గౌడ్ అన్నారు. శుక్రవారం దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో ఆంజనేయ స్వాముల ఇరుముడి సందర్భంగా మహా అన్నదాన ప్రసాదం కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం స్వాములను కౌన్సిలర్ అంజి గౌడ్ సన్మానించారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంబటి లోకేష్, విజయ్, వెంకట్, అంజయ్య, తదితరులుకార్యక్రమంలో పాల్గొన్నారు.








# రేవంత్ సర్కార్‌కు రోజులు దగ్గరపడ్డాయ్

**- తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్**

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 13(వార్తా వేదిక సూర్య):** హైదరాబాద్ లో ఆందోళన చేస్తున్న క్రమంలో పోలీస్ లు చేసిన దాడిలో మోత్కూర్ కు చెందిన రహీంబి అనే ఆశా కార్యకర్త గాయపడ్డారు. నల్లగొండ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా గాదరి కిషోర్, నల్గొండ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, కంచర్ల కృష్ణారెడ్డి వారిని పరామర్శించి, ఆర్థిక సాయం అందించి, భరోసాను కల్పించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ..తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆందోళన చేస్తున్న ఆశా కార్యకర్తల పై పోలీసులు కర్కశంగా వ్యవహరించారు అన్నారు.ఆడబిడ్డలను అవమణిస్తూ,దాడులు చేస్తూ, ఆశ కార్యకర్తలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన దాడికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు..తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ. ఆందోళన చేస్తున్న ఆశా కార్యకర్తల పై పోలీసులు కర్కశంగా వ్యవహరించారు అన్నారు.

## బిఆర్ఎస్, బిజెపి పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన గుడిపల్లి గ్రామస్తులు

**దేవరకొండ డిసెంబర్ 13 న్యూస్ (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గంలోని గుడిపల్లి మండల కేంద్రానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సూరబోయిన రమేష్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి ఎర్ర శ్రీను, బిజెపి సీనియర్ నాయకులు భూతం యాదగిరి, వార్డు సభ్యులు ఆంజనేయులు, పలువు చెరువు డైరెక్టర్ వెంకటయ్య వారితో పాటు 50 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు





నాయక్.అనంతరం ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు.
సంక్రాంతి పండుగ తర్వాత అర్హులైన వారందరికీ రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయబోతున్నాం. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసి విస్తృతంగా ప్రచారం చేయాలి అని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోడియా నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు తిప్పర్తి రూక్మ రెడ్డి,కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,తెర సత్యనారాయణ రెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, ఎంపీటీసీలు చంద్ర రెడ్డి,నారాయణ నాయక్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రమేష్ నాయక్,కాంగ్రెస్ నాయకులు వెంకన్న స్వామి,యువ నాయకులు బాబు రామ్ నాయక్, సుభాష్ నాయక్,మహేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# క్రీడాకారులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది

## అర్హులైన క్రీడాకారులకు జాతీయ స్థాయిలో శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది : దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ డిసెంబర్ 13 న్యూస్ (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గంలోని డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా,ప్రజా పాలనా విజయోత్సవంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ – క్రీడా పోటీల్లో ముఖ్య అతిథులుగా హాజరై,సిఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన దేవరకొండ నియోజకవర్గ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం క్రీడాకారులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం అని అన్నారు.

అర్హులైన క్రీడాకారులకు రాష్ట్ర జాతీయ స్థాయిలో శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

గతం మాదిరి కాకుండా క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం పలుమార్గాలు అన్వేషిస్తుందని తెలిపారు.

అద్భుత స్పందన క్రీడాకారుల నుండీ ఆటలాల్లో



ఊహించిన్నా దాని కంటే ఎక్కువ స్పందన వచ్చిందని తెలిపారు. గెలిచిన వారు గెలుపును నిలుపుకోవాలని,ఓడిన వారు గెలుపు కోసం పోరాడాలని అన్నారు.

దేవరకొండ నియోజకవర్గానికి చెందిన క్రీడాకారులు రాష్ట్ర,జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చూపాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,మండల పార్టీ అధ్యక్షులు రాజేష్ రెడ్డి,నాగార్జున రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ యాదవ్,చందంపేట మండల పార్టీ అధ్యక్షులు బధ్య నాయక్, సీపీఐ నాయకులు బొడ్డుపల్లి వెంకట్ రమణా,శైలేష్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డమిది సాయి,ఎంపిడిఓ వెంకన్న,తహసీల్దార్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేఖ్య నాయక్, లక్పాతి నాయక్, లోఖ్య నాయక్,యుత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వెన్నెల,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమర్ , వేణు, ఖాయుమ్,గోపాల్ నాయక్,ఉపాధ్యాయులు, వివిధ గ్రామాల,పీటీలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.





# బీటీ రోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ డిసెంబర్ 13 న్యూస్ (వార్త వేదిక సూర్య):** దేవరకొండ మండలంలోని తాటికొల్ గ్రామం నుండి కొమ్మేపల్లి.వయా గొల్లపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పేదల సంక్షేమం,అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. నిర్మాణ పనులు నాణ్యతతో త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రోడ్డు సరిగా లేక ప్రయాణానికి ఆయా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు అని అన్నారు. పనులలో నాణ్యత లోపాలు జరగకుండా నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరగాఅందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.

ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న కలను నెరవేర్చిన దేవర కొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్‌కి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ముఖ్యంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి అరుణ సురేష్ గౌడ్, మాజి ఎంపీపీ జాని యాదవ్, తాటి కోల్ మాజీ సర్పంచ్ ధనలక్ష్మి బాల నారాయణ,మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,సీనియర్ నాయకులు తిప్పర్తి రూక్మా రెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,చందంపేట మండల పార్టీ అధ్యక్షులు బధ్య నాయక్, తూమ్ నాగార్జున రెడ్డి,ఉప సర్పంచ్ రవి, పల్సా కటం గౌడ్, PACs డైరెక్టర్ సత్యనారాయణ,రమణా,మాజి ఎంపీటీసీ మంజుల మోతిలాల్ నాయక్,ఎంపీడీఓ డానియల్, AE, పంచాయతీ కార్యదర్శి మూర్తి,యువ నాయకులు బాబు రామ్ నాయక్, సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.






# ప్రతిభ కలిగిన క్రీడాకారులు పల్లె నుంచి ప్రపంచ స్థాయికి ఎదగాలి : ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ డిసెంబర్ 13 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించే లక్ష్యంగా పల్లె నుంచి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సి ఎమ్ ఎస్ కప్పు క్రీడోత్సవాలలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ



జూనియర్ కళాశాల గ్రౌండ్ నందు నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడోత్సవాలను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారుతో, విద్యార్థులతో కలసి మాట్లాడి వారితో కబడ్డీ, వాలి బాల్ ఆటలను ఆడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని ప్రతిభ కలిగిన క్రీడాకారులు కేవలం పల్లెలలో పరిమతమై పోకుండా ప్రపంచ స్థాయికి ఎదగాలి అనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ క్రీడోత్సావాలను నిర్వహిస్తున్నారు అని అన్నారు. క్రీడలను విద్యార్థులను, యువకులను శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా బలంగా తయారు చేస్తుందని అన్నారు. క్రీడల వలన ఆరోగ్యంగా కూడా ఉండవచ్చని ప్రతిఒక్కరి క్రీడల్లో ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి.ఎల్.ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.




# బాలికలకు మెరుగైన విద్య అందించడమే లక్ష్యం

**- ఎమ్మెల్యే బి.ఎల్.ఆర్**



**మిర్యాలగూడ డిసెంబర్ 13 (వార్త వేదిక సూర్య):** మిర్యాలగూడ మండలం అలగడప గ్రామంలో నూతనంగా 3.25 కోట్లతో మంజూరు చేసిన కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల నూతన భవన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పేద మధ్యతరగతి బాలికలకు మెరుగైన ఉన్నత విద్యలను అందించాలని లక్ష్యంతో ఇంటర్మీడియట్ కళాశాల భవన నిర్మాణం చేయడం జరుగుతుంది అని అన్నారు. ప్రభుత్వం పేద మధ్యతరగతి, విద్యార్థులకు మెరుగైన వసతులతో కూడిన విద్యను అందించేందుకు కస్తూర్బా,మోడల్ స్కూల్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో 40 శాతం డైట్,కాస్మొటిక్ చార్జీలను పెంచి వారికి అండగా ఉందని అన్నారు.

ఆడబిడ్డ చదువు కేవలం ఒక ఇంటికి మాత్రమే కాదు, మొత్తం సమాజాన్ని ప్రభావితం చేస్తుంది అని అన్నారు. కావున బాలికలు అందరూ మంచిగా చదువుకొని విద్యలో రాణించాలని మీకు ఎలాంటి అవసరాలు ఉన్నా నేను అండగా ఉంటా అని అన్నారు.

కళాశాల భవనాన్ని త్వరగా పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం వరకు ఇంటర్మీడియట్ క్లాసులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఓ, ఎం ఇ ఓ , కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఎంఎస్ఎఫ్ పీఏపల్లి మండల అధ్యక్షులుగా గండు సంజయ్ మాదిగ

**దేవరకొండ డిసెంబర్ 13 న్యూస్ (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం, పీఏపల్లి మండలంలో మాదిగ విద్యార్థుల సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న.దేవరకొండ నియోజకవర్గం,మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఇన్చార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ మాట్లాడుతూ ఈనెల 18 న ఉమ్మడి నల్గొండ జిల్లా, మాదిగ విద్యార్థుల సదస్సు విజయవంతం చేయాలని పిలుపు ఇవ్వడం జరిగింది,ఎస్సీ వర్గీకరణ అమలు కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వ మీద జరగబోయే పోరాటానికి మాదిగ బిడ్డలందరూ సిద్ధంగా ఉండాలని, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టడానికి సంసిద్ధం కావాలని కోరడం జరిగింది.

ప్రతి గ్రామంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ కమిటీలను ఏర్పాటు చేసుకొని నూతన జెండా ఆవిష్కరణ చేసుకొని జాతిని పోరాటానికి సిద్ధం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో MSF పీఏ పల్లి నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది.




మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ పీఏపల్లి మండల అధ్యక్షులుగా గండు సంజయ్ మాదిగ, నియమించడం జరిగింది

మండల ప్రధాన కార్యదర్శిగా మద్దిమడుగు రంజిత్ మాదిగ నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంతోష్, బన్నీ,గణేష్, ముఖేష్, శ్రీను, సల్మాన్, సన్నీ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# బంతిని చూసి బాదడమే
# ఇప్పటి జనరేషన్

టీమిండియా స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ ప్రత్యర్థి బౌలర్ ఎవరా? అనేది తమ జనరేషన్ బ్యాటర్లకు అనవసరమని, బంతిని చూసి బాదడమే తమకు తెలుసని టీమిండియా స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ తెలిపాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా గబ్బా వేదికగా శనివారం నుంచి ప్రారంభం కానున్న మూడో టెస్ట్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియాతో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. తొలి రెండు టెస్ట్‌ల్లో ఇరు జట్లు చెరో విజయం సాధించడంతో సిరీస్ 1-1తో సమంగా నిలిచింది. దాంతో గబ్బా టెస్ట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే ఈ మ్యాచ్ ప్రిపరేషన్స్‌ను టీమిండియా పూర్తి చేసుకుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో శుభ్‌మన్ గిల్ పాల్గొన్నాడు. తమ ప్రిపరేషన్స్‌కు సంబంధించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని తాము తాజాగా ప్రారంభిస్తామని, మూడు టెస్ట్‌ల సిరీస్‌గా భావించి ఆడుతామని చెప్పాడు. 'ఒక్కసారి కూడా గెలవకపోతే బాధపడాలి. కానీ గత పర్యటనలో మేం ఇక్కడ విజయం సాధించాం. భారత గడ్డపై అదే జోరు కొనసాగించాం. ప్రత్యర్థి బౌలర్ ఎవరా? అనేది ఈ జనరేషన్‌కు అనవసరం. బంతిని చూసి ఆడటమే తెలుసు. టీమిండియా డ్రెస్సింగ్ రూమ్ అంతా బాగుంది. జట్టంతా కలిసి డిన్నర్ చేశాం. ఎంతో సరదాగా గడిపాం. అడిలైడ్‌లో మేం ఆశించిన ఫలితం దక్కలేదు. అయితే ఈ పరాజయంతో ఆందోళన పడటం లేదు. ఇక నుంచి మూడు టెస్ట్‌ల సిరీస్‌గా భావించి ఆడుతాం. గబ్బా టెస్ట్‌లో గెలిస్తే.. మెల్‌బోర్న్, సిడ్నీలోనూ పైచేయి



సాధిస్తాం. గత సిరీస్‌లోనూ అడిలైడ్‌లో మాకు ఓ పరాజయం ఎదురైంది. కానీ ఆ తర్వాత మ్యాచ్‌ల్లో విజయం సాధించి సిరీస్ కైవసం చేసుకున్నాం. ఇప్పుడూ కూడా అదే సానుకూల దృక్పథంతో బరిలోకి దిగుతాం. గబ్బాలో మాకు మెరుగైన రికార్డ్ ఉంది. ఇక్కడికి రాగానే మైదానం మొత్తం తిరిగాం. ఇక్కడ మంచి జ్ఞాపకాలు ఉన్నాయి. ఈ పిచ్ కూడా బాగుంటుంది.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు. వరల్డ్ చెస్ ఛాంపియన్ టైటిల్ గెలిచిన దొమ్మరాజు గుకేశ్‌కు టీమిండియా తరఫున శుభ్‌మన్ గిల్ అభినందనలు తెలిపాడు. అతి చిన్న వయసులోనే వరల్డ్ చెస్ ఛాంపియన్ గెలవడం దేశానికే గర్వకారణమని కొనియాడాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్‌లో శుభారంభం చేసిన టీమిండియా.. ఆ జోరును మాత్రం కొనసాగించలేకపోయింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో 295 పరుగుల తేడాతో గెలిచిన టీమిండియా.. అడిలైడ్‌లో మాత్రం 10 వికెట్ల తేడాతో చిత్తయ్యింది.

# సుందర్ గబ్బా టెస్ట్ ఆడేనా?



బ్రిస్బేన్ టెస్టు కోసం ఆస్ట్రేలియా తన ప్లేయింగ్ ఎలెవన్‌ని ఖరారు చేసింది. అయితే, టీమ్ ఇండియా ఏలాంటి ప్లేయింగ్ 11తో మైదానంలోకి రానుందో ఆసక్తిగా మారింది. ఈ క్రమంలో ఓ ఫొటోతో ఈ అంచనాలకు తెర దింపినట్లైంది. తాజాగా బయటకు వచ్చిన ఓ ఫొటోతో ప్లేయింగ్ 11పై ఓ క్లారిటీ వచ్చేసింది. వాషింగ్టన్ సుందర్ షేర్ చేసిన ఫొటో కారణంగా గబ్బా టెస్టు కోసం టీమ్ ఇండియా ప్లేయింగ్ ఎలెవన్ గురించి ఊహాగానాలు మొదలయ్యాయి. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, భారత స్పిన్ ఆల్ రౌండర్ సుందర్ ఎలాంటి ఫొటోను ప్రపంచానికి అందించాడు? అతను తన %శ% హ్యాండిల్‌తో పాటు మరో 3 ఫొటోలను పోస్ట్ చేశాడు. అందులో 14 డిసెంబర్ 2024, బ్రిస్బేన్. సుందర్ ఈ పోస్ట్‌కి క్యాప్షన్‌ని ఒకే పదంలో రాశాడు. వాషింగ్టన్ సుందర్ షేర్ చేసిన ఫొటో గబ్బా టెస్ట్ కోసం టీమ్ ఇండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో అతనిని చేర్చడానికి సూచనగా మారింది. భారత జట్టులో అశ్విన్ స్థానంలో సుందర్‌కు అవకాశం కల్పించవచ్చు. ఇక్కడ ఆడిన చివరి టెస్టులో భారత్ విజయంలో అతని పాత్ర నిర్ణయాత్మకమైనందున భారత జట్టు మేనేజ్‌మెంట్ దీన్ని చేయాలని ఆలోచిస్తుండవచ్చు. 2 ఇన్నింగ్స్‌లలో 84 పరుగులు చేయడం ద్వారా, పంత్, గిల్ తర్వాత అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగా నిలిచాడు. జట్టులోని మిగతా ఆటగాళ్ల విషయానికొస్తే, గబ్బా పిచ్ స్వభావాన్ని బట్టి చూస్తే, అందులో ఎలాంటి మార్పులకు అవకాశం లేదు. అంటే, బ్యాటింగ్, ఫాస్ట్ బౌలింగ్‌లో ఏదైనా మార్పు వచ్చే అవకాశాలు తక్కువ. అడిలైడ్‌లో ఆడిన ఆటగాళ్లే అక్కడ కూడా ఆడుతున్నారు.

**టీమ్ ఇండియా ప్రాబబుల్ ప్లేయింగ్ 11:**

%రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, నితీష్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా.

## ఆఖరి వన్డేలో వెస్టిండీస్ ఘన విజయం

**నాలుగు వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌పై విజయం**

సెయింట్ కిట్స్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన ఆఖరి వన్డేలో వెస్టిండీస్ నాలుగు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మూడు వన్డేల సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. 2014 తర్వాత బంగ్లాదేశ్‌పై వన్డే సిరీస్ గెలిచిన విండీస్.. మూడో వన్డేలో రికార్డు ఛేజింగ్ చేసింది. సెయింట్స్ కిట్స్ వేదికలో ఇదే అత్యుత్తమ ఛేదన. అంతేగాక వన్డే ఫార్మాట్‌లో వెస్టిండీస్ ఇదే అత్యుత్తమ మూడో ఛేదన. ఈ సిరీస్ ప్రారంభానికి ముందు విండీస్ వరుసగా 11 వన్డేలు ఓడిపోవడం గమనార్హం. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత 50 ఓవర్లలో అయిదు వికెట్లకు 321 పరుగులు చేసింది. మహ్మదుల్లా (84 నాటౌట్‌బీ 63 బంతుల్లో, 7 ఫోర్లు, 4 సిక్సర్లు), కెప్టెన్ మెహదీ హసన్ మిరాజ్ (77బీ 73 బంతుల్లో, 8 ఫోర్లు, 2 సిక్సర్లు), సౌమ్య సర్కార్ (73బీ 73 బంతుల్లో, 6 ఫోర్లు, 4 సిక్సర్లు), జేకర్ అలీ (62 నాటౌట్‌బీ 57 బంతుల్లో, 5 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధశతకాలతో సత్తాచాటారు. విండీస్ బౌలర్లలో అల్జారీ జోసెఫ్ రెండు వికెట్లు, మోటియ్, రూథర్‌ఫర్డ్ తలో వికెట్ తీశారు. అయితే



బంగ్లాదేశ్ 9 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. కానీ సౌమ్య సర్కార్- మెహదీ హసన్ మూడో వికెట్‌కు 136 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి ఇన్నింగ్స్ చక్కదిద్దారు. ఇక ఆఖర్లో ఆరో వికెట్‌కు మహ్మదుల్లా-జేకర్ అలీ అభేద్యంగా 150 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నమోదుచేశారు. అనంతరం ఛేదనకు దిగిన వెస్టిండీస్ 45.5 ఓవర్లలోనే ఆరు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. అరంగేట్ర ప్లేయర్లు అమీర్ జాంగూ (104 నాటౌట్‌బీ 83 బంతుల్లో, 6 ఫోర్లు, 4 సిక్సర్లు), కీసీ కార్టీ (95బీ 88 బంతుల్లో, 10 ఫోర్లు, 2 సిక్సర్లు) విధ్వంసం సృష్టించారు.

## అంజింక్యా రహానే విధ్వంసకర బ్యాటింగ్



ప్రతిష్టాత్మక దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబై ఫైనల్ చేరింది. బరోడాతో శుక్రవారం జరిగిన తొలి సెమీఫైనల్లో ముంబై 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టీమిండియా వెటరన్ బ్యాటర్ అంజింక్యా రహానే(56 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్స్‌లతో 98) విధ్వంసకర బ్యాటింగ్‌తో ముంబై విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బరోడా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 158 పరుగులు చేసింది. శశ్వాత్ రావత్(29 బంతుల్లో 4 ఫోర్లతో 33), కృనాల్ పాండ్యా(24 బంతుల్లో 4 ఫోర్లతో 30), శివాలిక్ శర్మ(24 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 36 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ముంబై బౌలర్లలో మోహిత్ అవస్థీ, శార్దూల్ ఠాకూర్, శివమ్ దూబే, తనూష్ కోటియన్, అథర్వ అంకోలేకర్ తలో వికెట్ తీయగా.. సుయాన్ష్ షెడ్గే రెండు వికెట్లు

### తొలి సెమీఫైనల్లో ముంబై 6 వికెట్ల తేడాతో విజయం

పడగొట్టాడు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన ముంబై 17.2 ఓవర్లలో 4 వికెట్లకు 164 పరుగులు చేసి గెలుపొందింది. ఓపెనర్ పృథ్వీ షా(8) విఫలమవ్వగా.. అజింక్యా రహానే, శ్రేయస్ అయ్యర్(30 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 46) రాణించారు. ఈ ఇద్దరూ రెండో వికెట్‌కు 88 పరుగులు జోడించారు. హాఫ్ సెంచరీ ముంగిట అయ్యర్ ఔటవ్వగా.. అజింక్యా రహానే శతకాన్ని చేజార్చుకున్నాడు. సుర్యాన్ష్ షెడ్గే విన్నింగ్ సిక్స్‌తో విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. బరోడా బౌలర్లలో హార్దిక్ పాండ్యా, అతిత్ షేత్, అభిమన్యుసింగ్ రాజ్‌పుత్, శశ్వాత్ రావత్ తలో వికెట్ తీసారు. విధ్వంసకర బ్యాటింగ్‌తో ముంబై విజయంలో కీలక పాత్ర పోషించిన రహానేకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. ఈ టోర్నీ రహానే అసాధారణ ప్రదర్శన కనబర్చాడు.

వరుసగా 52, 68, 22, 95, 84, 98 పరుగులు చేశాడు. ఈ టోర్నీ ఇప్పటి వరకు 8 మ్యాచ్‌లు ఆడిన రహానే.. 172 స్ట్రైక్‌రేట్‌తో 366 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా కొనసాగుతున్నాడు. ఐపీఎల్ 2025 సీజన్ ముంగిట రహానే సూపర్ ఫామ్ కనబర్చడంతో అతన్ని కొనుగోలు చేసిన కేకేఆర్ సంతోషంలో మునిగి తేలుతోంది. రూ. 1.50 కోట్ల కనీస ధరకే రహానేను కేకేఆర్ దక్కించుకుంది. వచ్చే సీజన్‌లో అతనికే సారథ్య బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. రహానే బ్యాటింగ్‌పై ప్రశంసల జల్లు కురిపిస్తూ వరుస ట్వీట్లు చేసింది. 'కొన్నిసార్లు 90 పరుగులు కూడా సెంచరీల్లాంటి అనుభూతినిస్తాయి. తినడం, పడుకోవడం.. భారీ స్కోర్లు చేయడం రహానే రొటీన్'అని కొనియాడింది.









# ప్రజా నాట్యమండలి & వీధి నాటకోత్సవాల కార్యక్రమంలో
# పాల్గొన్న చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు





**చౌటుప్పల్, డిసెంబర్ 13 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల పట్టణ కేంద్రంలోని చిన్నకొండూరు రోడ్డు దొరవారి ఇంటి దగ్గర ప్రజా నాట్యమండలి & వీధి నాటకోత్సవాల కార్యక్రమం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు. ఆయన చేతుల మీదుగా పాటల సిడి నీ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .పాటలకు ఉన్న శక్తి అమోఘమైనది కార్మికుల,కర్షకుల కోసం పాటల ద్వారా వారి సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతున్నది. ప్రజల్లో చైతన్యవంతం తీసుకొచ్చేందుకు పాటలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. రోజు రోజుకి వీధి నాటకాలు అంతరించిపోతున్నాయనీ అన్నారు.

ప్రభుత్వం వీధి నాటకాలను గుర్తించి గ్రామీణ కళలను ప్రోత్సాహించాలి అదేవిధంగా పాటకు ఉన్నంత శక్తి మరి ఏరంగానికి లేదు ప్రజల్లో సామాజిక స్పృహ కల్పించేందుకు పాటల చిత్రీకరణ జరుగుతోంది. గాయకుడు సదానందం పాడిన పాట అందర్నీ ఆకర్షింప చేసినది అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జహంగీర్,మాజీ ఎమ్మెల్సీ చేరుపల్లి సీతారాములు,పార్టీ నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యదర్శి గోశిక కరుణాకర్, ఎండి పాషా, మాజీ మున్సిపాలిటీ కార్యదర్శి బండారు నరసింహ,అవ్వారు గోవర్ధన్, కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్, దండా అరుణ్ కుమార్, అవ్వారు రామేశ్వరి,డాక్టర్ శ్వేతా ప్రియాంక మరియు సిపిఎం పార్టీ ప్రతినిధులు ప్రజా నాట్యమండలి కళాకారులు పాల్గొన్నారు.





# 'సంబరాల ఏటిగట్టు'తో తేజ్ ఊచకోత ఎలా ఉంటుందో చూస్తారు: రామ్ చరణ్

మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ యాక్షన్-ప్యాక్డ్ ఇంటెన్స్ రోల్‌లో కనిపించనున్నారు. హనుమాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ "కార్నేజ్" టీజర్‌ను లాంచ్ చేశారు. కార్నేజ్ వీడియో సాయి దుర్గ తేజ్ విధ్వంసక, ఇంటెన్స్ క్యారెక్టర్ కు స్నీక్ పీక్ అందిస్తోంది. రామ్ చరణ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్నేజ్ లాంచ్ ఈవెంట్ జరిగింది. ఈ చిత్రానికి (సంబరాల ఏటిగట్టు) అనే పవర్ ఫుల్ టైటిల్ ని ఖరారు చేశారు. టైటిల్ ని కార్నేజ్ వీడియో ద్వారా రివీల్ చేశారు. ఇది శక్తివంతమైన, విభిన్నమైన వాయిస్‌ఓవర్స్ తో ఓపెన్ అయ్యింది.

కార్నేజ్ లాంచ్ ఈవెంట్ లో రామ్ చరణ్ మాట్లాడుతూ.. వేదికపై ఉన్న డైరెక్టర్స్, యాక్టర్స్, ప్రొడ్యూసర్స్ కి, అలాగే మేము ఎంతగానో గుండెల్లో పెట్టుకొని ప్రేమించేమా అభిమానులందరికీ పేరుపేరునా నమస్కారం. ముందుగా తేజ్ కి కంగ్రాచ్యులేషన్స్. ఒక ఫైటర్ లా ఈ టెన్ ఇయర్స్ ని పూర్తి చేశాడు. ఇది బ్యూటిఫుల్ జర్నీ. తేజ్ ఒక మంచి యాక్టర్ మాత్రమే కాదు మంచి వ్యక్తి. అది మీ అందరికీ తెలుసు. తను ఒక మంచి తమ్ముడు, మంచి అన్నయ్య, మంచి కొడుకు, మంచి మేనల్లుడు. తను ప్రతి క్యారెక్టర్ కి తపన పడతాడు. కష్టపడతాడు. మీ అందరి సపోర్ట్ వల్లే తను ఇక్కడ ఉన్నాడు. తేజు ఇక్కడ ఎలా నిలిచి ఉండటానికి కారణం అభిమానుల బ్లెస్సింగ్స్. ఇది తనకి పునర్జన్మ. ఈ జన్మ అభిమానులే ఇచ్చారు. అంత పెద్ద యాక్సిడెంట్ తర్వాత తేజు మళ్లీ ఇక్కడ నిల్చున్నాడు అంటే తిను మా తేజ్ కాదు మీ తేజు. మీ అందరికీ తేజ్ తరపున, మా విజయ అక్క తరపున పేరుపేరునా ధన్యవాదాలు. ఇది తేజుకి 18 ఫిల్మ్. సంబరాల ఏటిగట్టు. అందరికీ ఒకటే మాట చెబుతున్నా. తేజు ఊచకోత ఎలా ఉంటుందో ఈ సినిమాతో చూడబోతున్నారు అన్నారు.

# 'సంక్రాంతికి వస్తున్నాం' నుంచి క్లాసిక్ కాప్ లుక్



విక్టరీ వెంకటేష్ చాలా సినిమాల్లో పోలీసు పాత్రలు పోషించినప్పటికీ ఆయన హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం' లో క్యారెక్టర్ చాలా డిఫరెంట్ గా ఉంటుంది. సినిమాలోని మేజర్ పార్ట్ ఎక్స్ పోలీసుగా, ఫ్యామిలీ మ్యాన్‌గా కనిపించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై బ్లాక్‌బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఫస్ట్ సింగిల్ గోదారి గట్టు బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఈ రోజు, వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా, మేకర్స్ సెకండ్ సింగిల్- మీను ప్రోమో రిలీజ్ చేశారు. ప్రోమోలో వెంకటేష్ తన ఎక్స్ లవర్ మీను (మీనాక్షి చౌదరి)ని సరదాగా ఆటపట్టిస్తూ, అతని భార్య (ఐశ్వర్య రాజేష్) కూడా ఉల్లాసంగా ఉండే ఇంటి వేడుకను ప్రజెంట్ చేసింది. వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ ఇద్దరూ సాంప్రదాయ దుస్తులలో కనిపిస్తుండగా, మీనాక్షి ట్రెండీ ఎటైర్ కనిపిస్తుంది. స్టైలిష్ కాప్‌గా వెంకటేష్ అద్భుతమైన ట్రాన్స్ ఫర్మేషన్ ప్రోమోలో వండర్ ఫుల్ మూమెంట్. ఖాకీ యూనిఫామ్‌లో సన్ గ్లాసెస్‌తో ధరించి, వెంకటేష్ క్లాసిక్ కాప్ లుక్ లో కనిపించారు.

# రెమ్యూనరేషన్ ఆ లెవల్లోనే

పాన్ ఇండియా హీరోయిన్‌గా తిరుగులేని ఇమేజ్ తో దూసుకుపోతున్న అందాల భామ రష్మిక మందన. 'పుష్ప' సినిమా తర్వాత రష్మిక క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. 'యానిమల్' మూవీతో ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ చిత్రం 900 కోట్లకి పైగా కలెక్షన్స్ అందుకుంది. దీని తర్వాత తాజాగా వచ్చిన



'పుష్ప 2' సినిమా ఏకంగా ఆరు రోజుల్లోనే 1000 కోట్ల క్లబ్ లో చేరిపోయింది. ఈ సినిమా లాంగ్ రన్ లో 1500 కోట్ల వరకు వసూలు చేస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ రెండు సినిమాలతో రష్మిక లక్కీ చార్మ్ గా మారిపోయింది. ఓ వైపు తన అందంతో అందరిని ఆకట్టుకుంటూనే మరో వైపు నటనతో కూడా ప్రేక్షకులని ఫిదా చేస్తోంది. అందుకే రష్మికకి సాలీడ్ క్రేజ్ వచ్చేసింది. ఆమె రెమ్యునరేషన్ కూడా అమాంతం పెంచేసింది. అయిన కూడా స్టార్ హీరోల ఫస్ట్ ఛాయస్ గా ఈ బ్యూటీ ఉంది. ఇదిలా ఉంటే రష్మిక మరోసారి రణబీర్ కపూర్ తో 'యానిమల్ పార్క్' మూవీలో స్క్రీన్ షేర్ చేసుకోబోతోంది. 'యానిమల్' కి సీక్వెల్ గా తెరకెక్కనున్న సినిమా కావడంతో 'యానిమల్ పార్క్' పైన భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. మొదటి సినిమాకి మించిన క్యారెక్టర్ తో ఈ సీక్వెల్ ఉండబోతోందనే హింట్ ఇప్పటికే సందీప్ రెడ్డి వంగా ఇచ్చేశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రష్మిక మందన ఈ 'యానిమల్ పార్క్' గురించి చూచాయగా కొన్ని హిట్స్ ఇచ్చింది. ఇప్పటికే సందీప్ రెడ్డి వంగా ఈ సీక్వెల్ స్టోరీ వన్ లైన్ ఆర్డర్ చెప్పారని తెలిపింది. ఈ సీక్వెల్ మొదటి సినిమా కంటే మరింత అడ్వాన్స్ వెర్షన్ గా ఉంటుందని రష్మిక చెప్పుకొచ్చింది. ఈ సినిమాలో రణబీర్ కపూర్ తో స్క్రీన్ షేర్ చేసుకోవడం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని రష్మిక చెప్పింది. ఇక ఈ మూవీ 2000 కోట్లకి పైగా కలెక్షన్స్ అందుకోవడం గ్యారెంటీ అని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ఈ సినిమా ద్వారా రష్మిక కచ్చితంగా అరుదైన ఫీట్ ని అందుకునే ఛాన్స్ కనిపిస్తోంది. ప్రస్తుతం స్టార్ హీరోలు వెయ్యి కోట్లు, 1500 కోట్లు, 2 వేల కోట్లు అంటూ టార్గెట్స్ పెట్టుకోగా రష్మిక సైతం అలాంటి సినిమాలలో భాగం అవుతుండడం విశేషం. ఇక అమ్మడు ఆ రేంజ్ ఫలితాలు అందుకోగలిగితే రెమ్యునరేషన్ లెక్క 10 కోట్లను దాటించే అవకాశం ఉంటుంది.



## విక్రమ్ కొత్తచిత్రం అనౌన్స్‌మెంట్

వెర్సటైల్ హీరో చియాన్ విక్రమ్, మండేలా, మావీరన్ చిత్రాలతో ప్రశంసలు అందుకునన్న క్రియేటివ్ డైరెక్టర్ మడోన్ అశ్విన్‌తో కొలాబరేట్ అవుతున్నారు. ఈ చిత్రానికి చచియాన్63 అనే వర్కింగ్ టైటిల్ పెట్టారు, శాంతి టాకీస్ ప్రొడక్షన్ నంబర్ 3 గా నిర్మాత అరుణ్ విశ్వ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అఫీషియల్ గా అనౌన్స్ చేశారు, ఈ కొలాబరేషన్ అశ్విన్ క్రియేటివిటీ, విక్రమ్ పవర్ హౌస్ పెర్ఫార్మెన్స్ బ్లెండ్ చేసి మరపురాని సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని అందించనుంది. మడోన్ అశ్విన్ విక్రమ్ కు సరిపోయే సబ్జెక్ట్ తో సరికొత్త అవతార్‌లో చూపించబోతున్నారు. ఈ చిత్రం త్వరలో ప్రారంభ మవుతుంది. నిర్మాత అరుణ్ విశ్వ మాట్లాడుతూ.. "దేశంలోని అత్యుత్తమ నటులలో ఒకరైన చియాన్ విక్రమ్ సర్‌తో కలిసి మా ప్రొడక్షన్ నంబర్ 3ని ప్రకటించడం మాకు చాలా సంతోషంగా వుంది. అతని ప్రయాణం ఎందరికో స్ఫూర్తినిస్తుంది. మనకు ఎన్నో చిరస్మరణీయమైన పాత్రలు, సంచలనాత్మక చిత్రాలను అందించిన నటుడితో చేతులు కలపడం మాకు గౌరవం.

# 'బచ్చలమల్లి' మంచి ఫ్యామిలీ ఎమోషనల్ యాక్షన్ డ్రామా: నిర్మాత రాజేష్ దండా

హీరో అల్లరి నరేష్ అప్ కమింగ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బచ్చల మల్లి'. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగాదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అమృత అయ్యర్ హీరోయిన్ గా నటిస్తున్నారు. సామజవరగమన,



ఊరు పేరు భైరవకోన బ్లాక్ బస్టర్స్ తర్వాత హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే విడుదలై టీజర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. బచ్చల మల్లి డిసెంబర్ 20న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత రాజేష్ దండా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

### బచ్చలమల్లి కథ ఎప్పుడు విన్నారు? ఈ జర్నీ ఎలా స్టార్ట్ అయింది?

ఇట్లు మారేడుమిల్లి సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు బచ్చలపల్లి కథ విన్నాను. కథ వినగానే బాడీలో ఒక ఎనర్జీ క్రియేట్ అయింది. మంచి ఎమోషనల్ ఫ్యామిలీ యాక్షన్ డ్రామా. నా మైండ్‌లో ఈ కథ ఉండిపోయింది. ఎక్కడికి వెళ్లినా ఈ కథే గుర్తుకొచ్చేది. నరేష్ గారికి కథ చాలా నచ్చింది. అయితే అప్పటికి నరేష్ వేరే సినిమాలు కమిట్ అవ్వడం వల్ల ఆయన కోసం రెండేళ్లు వెయిట్ చేసి ఈ సినిమా చేశాం. బచ్చలమల్లి క్యారెక్టర్ డ్రివెన్ సినిమా. 1980లో జరిగే కథ.

### ఇది రియల్ లైఫ్ స్టోరీనా?

మా డైరెక్టర్ ది తుని. అదే ఊర్లో బచ్చలపల్లి అనే ఒక వ్యక్తి ఉన్నారు. కేవలం ఆయన పేరుని మాత్రమే ఈ సినిమా కోసం తీసుకున్నాం. ఇది ఫిక్షనల్ స్టోరీ. రామ్ చరణ్ కి రంగస్థలం ఎలానో నరేష్ గారికి బచ్చలపల్లి అలాంటి సినిమా అవుతుంది. మంచి మంచి కథలు నన్ను వెతుక్కుంటూ వచ్చాయి. అది నా అదృష్టంగా భావిస్తున్నాను. సినిమా అద్భుతంగా వచ్చింది. సినిమా చూసి ఇది నరేష్ 2.0 అని ఫీల్ అవుతారు.

### బచ్చలపల్లి ఎలాంటి కథ?

లైఫ్ లో తప్పులు చేయొచ్చు. కానీ సరిదిద్దుకోలేని తప్పులు చేస్తే ఎలా ఉంటుందో బచ్చలపల్లి చూపించాం. మూర?త్వం బోర్డర్ దాటేసిన క్యారెక్టర్ ఇది. సినిమాలో ఎమోషన్స్ చాలా అద్భుతంగా ఉంటాయి. డైరెక్టర్ సుబ్బు చాలా కసితో సినిమా చేశాడు. చాలా హార్డ్ వర్క్ చేశారు. మళ్ళీ మళ్ళీ తనతో వర్క్ చేయాలని వుంది. మా బ్యానర్ లో తను వన్ అఫ్ ది బెస్ట్ డైరెక్టర్.

### మీ సినిమాలన్నిటికీ చాలా మంచి పేరు వచ్చింది. కథల విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటారు?

నేనొక ఆడియన్ గానే కథ వింటాను. ఫస్ట్ అఫ్ ఎక్సయిట్ చేస్తేనే సెకండ్ హాఫ్ వింటాను. ఒకే తరహాలో కాకుండా డిఫరెంట్ డిఫరెంట్ సబ్జెక్టులు చేయాలని భావిస్తాను. నా సినిమాలు మీరు గమనిస్తే ఒక దానికి ఒకటి పోలిక లేకుండా అన్ని డిఫరెంట్ జోనర్స్‌లో ఉంటాయి.

### విశాల్ చంద్రశేఖర్ మ్యూజిక్ గురించి?

ఈ సినిమాలో విశాల్ చంద్రశేఖర్ మ్యూజిక్ వన్ అఫ్ ది హైలెట్. పాటలు ఇప్పటికే జనాల్లోకి వెళ్ళాయి. సినిమా చూసిన తర్వాత ఇంకా బాగా కనెక్ట్ అవుతారు. బ్యాగ్రౌండ్ స్కోర్ అద్భుతంగా చేశారు. ఆర్ఆర్ తో నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్ళారు.

# డ్రింకర్‌సాయి లిరికల్



ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ నెల 27న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "డ్రింకర్ సాయి" సినిమా నుంచి 'డ్రింక్సు, డ్రింక్సు, డ్రింక్సు..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. 'డ్రింక్సు, డ్రింక్సు, డ్రింక్సు..' లిరికల్ సాంగ్ ను శ్రీ వసంత్ మంచి బీట్ తో కంపోజ్ చేయగా, చంద్రబోస్ క్యాచీ లిరిక్స్ అందించారు. రాహుల్ సిప్లిగంజ్ ఎనర్జిటిక్‌గా పాడారు.

# రాణి ముఖర్జీ ప్రధాన పాత్రలో 'మర్దానీ3' అనౌన్స్‌మెంట్

రాణి ముఖర్జీ ప్రధాన పాత్రలో యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందిన బ్లాక్ బస్టర్ చిత్రం 'మర్దానీ'. ఈ సినిమా విడుదలై 10 ఏళ్లు అవుతుంది. 2014లో ఈ చిత్రం విడుదలైంది. 2019లో దీనికి సీక్వెల్‌ను రూపొం దించారు.



ఈ రెండు చిత్రాలు సూపర్ హిట్ చిత్రాలుగా బాక్సాఫీస్ దగ్గర రాణించాయి. అలాగే ఈ సినిమాల కంటూ ఓ ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ కూడా క్రియేట్ అయ్యింది. నేటికి మర్దానీ2 రిలీజ్ యానివర్సరీ సంద ర్భంగా మర్దానీ3కి సంబంధించిన మేకింగ్ వీడియోను యష్‌రాజ్‌ఫిల్మ్స్ విడుదల చేసింది. ఇందులో రాణి ముఖర్జీ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ శివానీ శివాజీ రాయ్ పాత్రలో నటించారు. రాణి ముఖర్జీ గురించి మన ప్రేక్షకులకు ప్రత్యేకమైన పరిచయం అక్కర్లేదు. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తోన్న మర్దానీ ఫ్రాంచైజీలను ప్రేక్షకులకు ఎంతో గొప్పగా ఆదరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా రాణి ముఖర్జీ మాట్లాడుతూ "2025 ఏప్రిల్ నుంచి మర్దానీ3 చిత్రానికి సంబంధించిన షూటింగ్‌ను ప్రారంభించబోతున్నామని తెలియజేయటానికి ఎంతో సంతోషంగా ఉంది. పోలీస్ డ్రెస్ వేసుకుని ఓ అద్భుతమైన పాత్రను చేయటం నాకెప్పుడూ ప్రత్యేకమనే చెప్పాలి. ఈ పాత్రను చేయటం ద్వారా మీ నుంచి నాకు అపరిమితమైన ప్రేమాభిమానాలు లభించాయి. మర్దానీ3 సినిమాలో పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తుండటం ఎంతో గర్వంగా ఉంది.



## స్ట్రీమింగ్‌కు రెఢీ అయిన "హరికథ"

సరికొత్త కంటెంట్ ను ఎప్పటికప్పుడు ఓటీటీ లవర్స్ కు అందిస్తోన్న డిస్నీ ప్లస్ హాట్ స్టార్ "హరికథ" అనే మరో సరికొత్త వెబ్ సిరీస్ ను తీసుకొచ్చింది. హాట్ స్టార్ స్పెషల్స్ గా ఈ సిరీస్ స్ట్రీమింగ్ అవుతోంది. "హరికథ" వెబ్ సిరీస్ ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. మ్యాగీ "హరికథ" సిరీస్‌కు దర్శకత్వం వహిం చారు. దివి, పూజిత పొన్నాడ, రాజేంద్రప్రసాద్, శ్రీరామ్, మౌనిక రెడ్డి, అర్జున్ అంబటి, రుచిర సాధినేని, శ్రియా కొట్టం, ఉషా శ్రీ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. మైథాలజీ టచ్ తో ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్ గా తెరకెక్కిన "హరికథ" వెబ్ సిరీస్‌లో వైవిధ్యమైన కథా కథనాలు, యాక్షన్ ఎపిసోడ్స్, సీజీ వర్క్, రాజేంద్రప్రసాద్, శ్రీరామ్ వంటి మెయిన్ లీడ్ యాక్టర్స్ పర్ ఫార్మెన్స్ హైలైట్ గా నిలుస్తున్నాయి. హాట్ స్టార్‌కు మరో సక్సెస్ ఫుల్ వెబ్ సిరీస్‌ను అందిస్తూ "హరికథ" ప్రేక్షకులను ఆకట్టు కుంటోంది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**